


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 25-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 90 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఏ రంగం అభివృద్ధికైనా

# జలవనరులే కీలకం

- కేంద్ర సహకారమే ఉండి ఉంటే..
- నీరు-ప్రగతిపై సీఎం టెలికాన్ఫరెన్స్
- కేసీఆర్ అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారు
- స్పిల్‌వేలో క్రస్ట్ గేట్ల ప్రారంభం
- సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి: ఏ రంగం అభివృద్ధి సాధించాలన్నా జలవనరులే కీలకమని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నీరు-ప్రగతి పురోగతిపై సోమవారం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పోలవరానికి సీబీఐపీ అవార్డు రావడం మనందరికీ గర్వకారణమన్నారు. పోలవరానికి అటు అవార్డులు, ఇటు రికార్డులు దక్కుతున్నాయని ప్రశంసించారు. దీనికి కేంద్రం సహకారం కూడా తోడైతే మరింత అభివృద్ధి సాధించేవారమని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి కేంద్రం తోడ్పాటు లేదని, అయినా పట్టుదలతో ముందుకు వెళ్తున్నామన్నారు. కేంద్రం అడుగడుగునా ఇబ్బందులు పెడుతోందని, దేనినైనా ఎదుర్కోగల సత్తా తమకుందని, ప్రజా సహకారంతో వీటన్నింటినీ అధిగమిస్తున్నామని సీఎం స్పష్టంచేశారు. తుపాను బాధితులకు నగదు కొరత లేకుండా చూడాలని సీఎస్ పునేఠా అధికారులకు సూచించారు. బాధిత రైతులకు బ్యాంకర్లు పూర్తి తోడ్పాటు అందించాలన్నారు. పెథాయ్ పంటనష్టం అంచనాలు వెంటనే పూర్తి చేయాలని, రబీ పంట రుణాల పంపిణీ లక్ష్యం చేరుకోవాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

### స్పిల్‌వేలో క్రస్ట్ గేట్ల ప్రారంభం

ప్రధాని మోదీకి గుజరాత్ ప్రాజెక్టులపై ఉన్న మక్కువ.. పోలవరంపై లేదని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.53వేల కోట్లు అవసరమని, కేంద్రం మాత్రం దీనిపై ఎలాంటి ఆసక్తి చూపడం లేదని ఆరోపించారు. ప్రాజెక్టును చూసేందుకు ప్రధాని మోదీ ఒక్కసారైనా రాలేదని ఆయన విమర్శించారు. పోలవరం స్పిల్‌వేలో క్రస్ట్ గేట్లను అమర్చే ప్రక్రియను సీఎం చంద్రబాబు సోమవారం ప్రారంభించారు. అనంతరం ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన రైతు సదస్సులో సీఎం మాట్లాడారు.

పోలవరం ప్రాజెక్టు దేశంలోనే అద్భుతంగా తయారవుతుందని చెప్పారు. కాంక్రీటు పనులు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయని, వచ్చే నెల 7న గిన్నీస్ బుక్ రికార్డు సాధించేలా కాంక్రీట్ పనులు నిర్వహించనున్నామని తెలిపారు. ఆ రోజు 28 వేలకు పైగా క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి ప్రపంచ రికార్డు సృష్టించాలని సంకల్పించామని వివరించారు. దేశంలోనే వేగంగా పూర్తి చేసే ప్రాజెక్టుగా పోలవరం నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పనులు వేగంగా పూర్తి చేసిన ఘనత అధికారులు, ఇంజినీర్లు, నవయుగ సంస్థకు దక్కుతుందన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమెలాగో పట్టిసీమతో నిరూపించామన్నారు. పోలవరాన్ని సకాలంలో పూర్తి చేసి నీరందిస్తామని చెప్పారు. ప్రాజెక్టులో 63 శాతం నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. నిర్మాణ దశలోనే పోలవరం పర్యాటక ప్రాంతంగా మారిందని, రాష్ట్రం నలుమూలల నుంచి ఎంతో మంది ప్రాజెక్టును చూసేందుకు వస్తున్నారన్నారు. తరువాయి 2లో..

## ప్రజల మదిలో

# అటల్‌జీది సుస్థిర స్థానం

- నిరంతర పోరాట యోధుడు వాజ్‌పేయి
- వాజ్‌పేయి స్మారకార్థం రూ.100 నాణెం విడుదల



దిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 94వ జయంతి సందర్భంగా రూ. 100 స్మారక నాణేన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం విడుదల చేశారు.

దిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో భాజపా అగ్రనేత, వాజ్‌పేయి సన్నిహితుడు ఎల్‌కే అడ్వాణీ, లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహజన్, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్ షా తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ వాజ్‌పేయి సేవలను గుర్తుచేసుకున్నారు. అటల్ జీ లేరు అని నమ్మడానికి తన మనసు అంగీకరించడం లేదని మోదీ భావోద్వేగానికి గురయ్యారు. అనారోగ్యం కారణంగా దాదాపు దశాబ్దం పాటు ఆయన ప్రజలకు దూరంగా ఉన్నారు.

అయినప్పటికీ ఆయనను ఎవరూ మర్చిపోలేదని మోదీ అన్నారు. అటల్ జీ ఈ లోకాన్ని విడిచిన తర్వాత ఆయనకు అశేష జనం తుది వీడ్కోలు పలికారని, ప్రజల మదిలో ఆయన స్థానమేంటో చెప్పేందుకు అదే నిదర్శనమని అన్నారు.

ప్రజాస్వామ్యం మహోన్నతంగా ఉండాలని అటల్ జీ ఎప్పుడూ కోరుకునేవారు. పార్టీ సిద్ధాంతాలపై ఆయన ఎప్పుడూ రాజీ పడలేదు. భాజపాను అతిపెద్ద రాజకీయ పార్టీగా తీర్చిదిద్దేందుకు ఎంతగానో కృషిచేశారు. తన జీవితంలో చాలా ఏళ్లు ప్రతిపక్షంలో కొనసాగినప్పటికీ ప్రజల సమస్యల కోసం నిరంతరం తరువాయి 2లో..

## ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటే లక్ష్యం



కోల్‌కతా: ఒడిశా పర్యటనను పూర్తి చేసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ భువనేశ్వర్ నుంచి కోల్‌కతా నగరానికి చేరుకున్నారు. కోల్‌కతా చేరుకున్న సీఎంకు పశ్చిమ్ బంగ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్వాగతం పలికారు. అనంతరం తరువాయి 2లో..

# శత్రువులను సైతం క్షమించడమే క్రీస్తుతత్వం



- క్రీస్తు బోధనలు సన్మార్గానికి బాటలు
- క్రీస్తు సోదరులకు జగన్ శుభాకాంక్షలు
- 330వ రోజు ప్రజాసంకల్పయాత్ర
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్

శ్రీకాకుళం : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల క్రైస్తవులందరికీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సాటి మనుషుల పట్ల ప్రేమను, శాంతియుత సహజీవనం, సహనం, శత్రువుల పట్ల క్షమాగుణం.. ఇవన్నీ మానవాళికి క్రీస్తు తన జీవితం ద్వారా ఇచ్చిన మహోన్నత సందేశాలని ఆయన గుర్తు చేశారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయని జగన్ తరువాయి 2లో..




## నాలుగేళ్లలో బీసీలకు రూ.16వేల కోట్లు ఖర్చుచేశాం



విజయనగరం: తెదేపా అధికారంలోకి రాగానే ఎంబీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 2016లో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించామని చెప్పారు. విజయనగరంలో జడ్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యంత వెనుకబడిన తరగతుల సదస్సులో మరో మంత్రి సుజయకృష్ణ రంగారావుతో కలిసి పాల్గొన్నారు. నాలుగేళ్లలో బీసీల కోసం ప్రభుత్వం రూ.16వేల కోట్లు ఖర్చు చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. 11 బీసీ సమాఖ్యలకు రూ.490 కోట్లు ఖర్చు చేశామన్నారు. సంచార జాతులకు బ్యాంకు లింకేజీ లేకుండా సహాయం చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని ఆయన వివరించారు.

## కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు



నెల్లూరు: కేంద్ర ప్రభుత్వం సొమ్ముతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సోకులు చేసుకుంటున్నారని ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీ నారాయణ విమర్శించారు. సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన మీడియాతో తరువాయి 2లో..



# విశాఖ ఉత్సవ వేదిక వద్ద పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాకు చర్యలు

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : ఆర్.కె.బీచ్ వద్ద విశాఖ ఉత్సవ్ ప్రధాన వేదిక వద్ద పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాకు ఏర్పాట్లు చేయాలని జివియంసి కమిషనర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. తనఛాంబర్ లో విశాఖ ఉత్సవ్ ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. విశాఖ ఉత్సవ్ సందర్భంగా జివియంసి తరపున నిర్వహించవలసిన అన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. టేబ్లో (శకటం) ఏర్పాటు, లైటింగ్, డెకరేటివ్ లైటింగ్ ఏర్పాటు చేసి ఉత్సవానికి శోభతేవాలని పేర్కొన్నారు. ఆర్.కె.బీచ్ రోడ్, బీచ్‌లో చెత్త లేకుండా ఎప్పటికప్పుడు నిరంతరం తీసేవిదంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరాను జివియంసి ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. విశాఖ ఉత్సవాల సందర్భంగా త్రాగునీటి పేకట్ల అమ్మకం, సరఫరా లేకుండా వెండర్స్‌ను సూచించాలని పేర్కొన్నారు. అదేవిధంగా శానిటేషన్ తో బాటు ఇంజనీరింగ్ అధికారులు స్వీపింగ్ మేషిన్లు, కెర్బ్‌వాల్ పెయిం టింగ్, మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. బీచ్‌లోని విగ్రహాలను పరిం చేయాలని పేర్కొన్నారు. ఉత్సవ వేదికల వద్ద మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచడం తో బాటు ఉచితంగా వినియోగించుకోనే విధంగా వెసులుబాటు కల్గించాలని కోరారు. మొబైల్ టాయిలెట్లను అవసరమైన చోట ఏర్పాటు చేయాలని సూచించారు. సెంట్రల్ పార్కు వద్ద అన్ని షాపులలో డస్ట్‌బిన్లు అమర్చాలని పేర్కొన్నారు. హోర్డింగ్స్ అమరికలో ప్రైవేటు సంస్థలు ఏర్పాటుకు అవకాశం కల్పించాలని సూచించారు.విశాఖ ఉత్సవ్ ప్రాంగణాలలో స్వచ్ఛత ప్రతిబింబించేలా చూడాలని పేర్కొన్నారు.

సమావేశంలో అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, డిసిఆర్ సోమన్నారాయణ, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, యస్.ఇలు వేణుగోపాల్, పల్లంరాజు, ఇ.ఇ లు వెంకటి, రత్నాలరాజు, మహేష్, జోనల్ కమిషనర్లు నల్లనయ్య, చిట్టిరాజు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జివిఎంసి గ్రీవెన్సుకు 144 ఫిర్యాదులు

విశాఖపట్నం : జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్సుడేలో మొత్తం 144 ఫిర్యాదులు అందాయి. జివియంసి కమిషనర్ హరినారాయణన్ ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందిన మొత్తం 144 పిర్యాదులలో ప్రధాన కార్యాలయానికి సంబంధించి 22 ఫిర్యాదులు అందాయి. ఒకటవ జోన్ కు సంబంధించి 9, నాలుగవ జోన్‌కు సంబంధించి 8, ఐదవ జోన్‌కు సంబంధించి 97, ఆరవ జోన్‌కు సంబంధించి 8 ఫిర్యాదులందాయి.

వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగంకు సంబం ధించి 15, ప్రజారోగ్యవిభాగానికి సంబంధించి 7, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 43, యుసిడి విభాగానికి సంబంధించి 44, డిప్యూటి కమిషనర్ రెవిన్యూ విభాగంకు 15, ఇతరులకు సంబంధించి 19 పిర్యాదులు అందాయి.

# ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ద్వారా స్థానికులకు ఆదుకోంటాం

## కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం : జివియంసి పరిధిలోని మూడవ జోన్ కురుపాం మార్కెట్, కనకమ్మవారి వీధి, గణేష్‌నగర్, రాజేంద్రనగర్‌లలో వివాదాస్పద స్థలాలను సోమవారం కమిషనర్ హరినారాయణన్ పరిశీలించారు. ఈ సందర్భంగా కురుపాం మార్కెట్ స్థలంలో చాలా సంవత్సరాలుగా నివశిస్తున్నామని, మాకు గృహ లకు అవకాశం లేకుండా ఎండోమెంట్స్ శాఖ వ్యవహరిస్తున్నందున న్యాయం చేయాలని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. మొత్తం కురుపాం మార్కెట్ స్థలాలు, కట్టడాలు, కాలువలు పరిశిలించి విషయాన్ని కురుపాం మార్కెట్ ఎండోమెంట్ ప్రతినిధిని అడిగి తెలుసుకోన్నారు. మానవతా దృక్పధంతో ప్రత్యామ్నాయంగా గృహాలను మంజూరు చేస్తామని తెలిపారు. లేదు వివాదాన్ని కోర్టులో పరిష్కరించుకోవాలనుకొంటే మీ ఇష్టం అని పేర్కొన్నారు. అదేవిధంగా 13, 14 వార్డులలో కనకమ్మవీధి- గణేష్ నగర్, రాజేంద్రనగర్‌లలో గృహాలు, కాయగూరల మార్కెట్ స్థల వివాదాలను పరిశీలించారు. గృహాలు మంజూరు చేసినా ఎందుకు ఖాళీ చేసి అక్కడకు వెళ్ళడం లేదు, అని ప్రశ్నించారు. అందుకు సమాధానంగా మాకు కేటాయించిన గృహాలు వేరొకరు ఆక్రమించుకోన్నారని, కొన్ని గృహాలు అర్ధాంతరంగా నిర్మాణం ఆపేశారని తెలిపారు. వెంటనే పరిశిలించి కేటాయించాలని జోనల్ కమిషనర్, ఇఇ లకు ఆదేశించారు. కాయగూరల, చేపల విక్రయాలకు కేటాయించిన స్థలంలో ఏర్పాటు చేయడానికి స్థానికులు అభ్యంతరం చెప్పగా మరో స్థలం చూడాలని ఆదేశించారు. పర్యటనలో రెండవ జోనల్ కమిషనర్ నల్లనయ్య, మూడవ జోనల్ కమిషనర్ చిట్టిబాబు, ఇ.ఇ వెంకటి, గణేష్‌కుమార్, డిసిపి సురేష్, డి.ఇ శ్రీనివాస్, ఆర్.ఓ రమేష్, ఏ.ఇ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో చేర్పించాలి



కంచరపాలెంః స్థానిక 37వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బూత్ కన్వీనర్లు మరియు ఏరియా ఇంచార్జిల సమావేశం జరిగినది .ఈ సమావేశానికి 37వ వార్డు అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావు అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ముందుగా స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు .అనంతరం గంకల అప్పారావు మాట్లాడుతూ వార్డులో బూత్ కన్వీనర్లు అందరు ప్రజల వద్దకు వెళ్లి పార్టీ సభ్యత్వాలను అత్యధిక సంఖ్యలో చేయించినందుకు ధన్యవాదాలు తెలియజేసారు .అలాగే ప్రతి బూత్ కన్వీనర్ , సాధికార మిత్రులు ,కార్యకర్తలు , నిరంతరం ప్రజలతో కలసి వారి సమస్యలు అడిగి తెలుసు కొని అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి వాటిని పరిష్కరించటానికి కృషి చేయాలని తెలియజేసారు ,రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పధకాలు ప్రజలకు తెలియజేసి వాటిని సద్వినియోగ పర్చుకోనేల చూడాలని ఇంకా కేంద్ర ప్రభుత్వం వారు ఆంధ్రప్రదేశ్‌కి చేస్తున్న అన్యాయం అనగా ప్రత్యేక హోదా ,రైల్వే జోన్ ,కడప స్టీల్ ప్లాంట్, పెట్రోల్ ధరలు -గ్యాస్ ధరలు పెంపు , పోలవరానికి అంతరాయం, అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేయక పోవటం వెనుక ఉన్న ప్రధాని మోదీ అని ప్రజలకు తెలియజేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు, ఏరియా ఇంచార్జిలు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్‌కు 6 ఫిర్యాదులు

విశాఖపట్నం : జి.వి.యం.సి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెంబరు 1800-4250-0009) కార్యక్రమానికి 6 ఫిర్యాదులు అందాయి. ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి హాజరై పలువురి నుండి వచ్చిన ఫోన్ కాల్స్‌కు సమాధానం చెప్పారు. ఇందులో ఒకటవ జోన్‌కు సంబంధించి ఒకటి, రెండవ జోన్‌కు సంబంధించి ఒకటి, నాలుగవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఐదవ జోన్‌కు సంబంధించి ఒకటి, ఆరవజోన్‌కు సంబంధించి రెండు ఫిర్యాదులు అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి మూడురోజులులోగా నివేదిక సమర్పించాలని కోరారు.

# సీసీ రోడ్లు, మెట్లు మంజూరు

## పనులు పర్యవేక్షించిన వార్డు అధ్యక్షుడు



కంచరపాలెంః స్థానిక 37వ వార్డు పరిధిలో గల ఇందిరా నగర్ - 4 గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమంలో ప్రజలు వారికీ గల ముఖ్య సమస్య సి.సి రోడ్లు ,మెట్లు అని వార్డు అధ్యక్షుడు మరియు రాష్ట్ర గొర్రెల మేకల ఫెడరేషన్ డైరెక్టర్ గంకల అప్పారావుకు తెలియజేసారు. వెంటనే అయన స్పందించి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సి.సి రోడ్లు , మెట్లు మంజూరు చేయించి పనులు దగ్గరుండి పర్యవేక్షించారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/18-19/151**

1. నేవల్ డాక్‌యార్డు, విశాఖపట్నం వద్ద లిఫ్టింగ్ యంత్రములు/ఉపకరణములు, లిఫ్టింగ్ ట్యాకిల్స్, లిఫ్టింగ్ గేర్లు మరియు హ్యాండ్ ప్యాల్లెట్ ట్రాలలు తదితరములు టెస్టింగు, పరీక్ష, పర్యవేక్షణ మరియు సర్టిఫికేషన్ కొరకు సమర్ధ వ్యక్తుల సేవలు అద్దెకు తీసుకొనేందుకు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లు కోరుచున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: www.defproc.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 69,730/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"**అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి 19 జనవరి 19 (1830 గం.లు) లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0170/1819** **డిజిఎమ్ (ఆర్‌పి)**



# INDIAN NAVY

## AN OCEAN OF OPPORTUNITIES

**Indian Navy invites online applications from unmarried male candidates (who fulfill eligibility conditions as laid down by the Government of India) for enrolment as Sailor for entries given below:-**



Scan this QR Code to apply online



| S.No. | Entry | Age | Education Qualification | Pay Structure |
|---|---|---|---|---|
| (i) | Artificer Apprentice (AA) | Born Between 01 Aug 1999 to 31 Jul 2002 (Both dates inclusive) | Must have passed 10+2 with 60% or more marks in aggregate with Maths and Physics mandatory from educational boards recognized by MHRD, Govt of India | After successful completion of training, will be placed in level 3 of Defence pay Matrix (Rs.21,700/- to 69,100/-) & MSP @ RS.5200/- per month plus DA (as applicable) |
| (ii) | Senior Secondary Recruit (SSR) | Born Between 01 Aug 1998 to 31 Jul 2002 (Both dates inclusive) | Must Have passes 10+2 with Maths and Physics mandatory from educational boards recognized by MHRD, Govt of India | |
| (iii) | Matric Recruit (MR) | Born Between 01 Oct 1998 to 30 Sept 2002 (Both dates inclusive) | Must have passed Matriculation examination from educational boards recognized by MHRD, Govt of India | |

**Note:** Artificer Apprentice will be additionally admissible for 'X' Group Pay @ Rs.6200/- per month plus DA (as applicable).

**ONLINE APPLICATION FOR SAILOR'S ENTRIES WILL BE OPEN UNTIL 30 DEC 2018**

**Note:** (i) Identity proof is mandatory for online registration

(ii) Please read the instructions given in the website carefully before submitting your "e – Application"form.

For details visit www.joinindiannavy.gov.in & Employment News dated 15 December 2018.

davp 10701/11/0034/1819

# విజయభాను

సంపాదకీయం

## రుణ మాఫీ

ఆర్థికవేత్తలు, వ్యవసాయవేత్తలు తమ పరిధిలోనే ఆలోచిస్తారు. కానీ పరిపాలకులు మొత్తం సమాజాన్ని ద ృష్టిలో పెట్టుకొని పరిష్కారాలు అన్వేషిస్తారు. ముఖ్యమంత్రి వ్యవసాయరంగ వ్యూహం ఈ విధంగా రూపొందినదే. రైతులను ఆదుకోవడానికి నేరుగా నిధులు ఇవ్వడం (రైతు బంధు పథకం)తో సహా మన దేశంలో వ్యవసాయరంగాన్ని గట్టెక్కించడానికి వ్యవసాయ ఆర్థిక వేత్తలు సూచించిన పరిష్కారాలన్నీ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న సమగ్ర వ్యూహంలో ఉండటం విశేషం. తెలంగాణ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన తర్వాత ఇటీవల మరికొన్ని ఇతర రాష్ట్రాలు కూడా ఈ మేరకు నిర్ణయం తీసుకున్నాయి. ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు రుణమాఫీని ప్రకటించినప్పటికీ ఇంకా విధివిధానాలు ప్రకటించలేదు. ఈ రాష్ట్రాలు ఆచరణలో ఏ మేర మాఫీ చేస్తాయనే ఇంకా చెప్పలేని పరిస్థితి. ఈ రాష్ట్రాల నిర్ణయం ఎట్లా ఉన్నా, దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీపై చర్చ మొదలైంది. దీంతోపాటు వ్యవసాయ సంక్షోభాన్ని గట్టెక్కించ డమెట్లా అనే చర్చ కూడా ఓ మోస్తరుగా సాగుతున్నది. రుణమాఫీ వల్ల రైతులకు ప్రయోజనం జరుగదని వాదిస్తున్నవారు కూడా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతుబంధు వంటి పథకాలను ప్రశంసించడం గమనార్హం. పైగా వారు రుణమాఫీని వద్దంటూనే, వ్యవసాయ సంక్షోభ నివారణకు ఏ సూచనలు చేస్తున్నారో, వాటిని తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తుండటం కూడా గమనించవలసిన విషయం. రైతు రుణమాఫీని విడిగా చూడకుండా, సమగ్ర వ్యవసాయ వ్యూహం లో భాగంగా చూసినవారికి దాని ప్రాధాన్యం అర్థమవుతుంది. ఇప్పటివరకు జరిగిన రుణమాఫీలు, ఇప్పుడు ఇతర రాష్ట్రాలు కొన్ని ప్రకటించిన రుణమాఫీలతో పోలిస్తే, తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న రుణమాఫీ స్వభావరీత్యా భిన్నమైంది. మిగతా నాయకుల మాదిరిగా ఓట్ల కోసం అనుసరించే ఉపశమనంగా కాకుండా వ్యవసాయ సంక్షోభంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల ఈ పథకం రైతులకు ఉపయోగకరంగా మారుతున్నది. జాతీయస్థాయి రాజకీయాల్లో కొత్త ఒరవడి ప్రవేశపెట్టాలని భావిస్తున్న కేసీఆర్‌కు- వ్యవసాయరంగంలో తాను సూచించే పరిష్కారాలకు తెలంగాణ నమూనా ఉపయుక్తంగా ఉంటుంది. నీతి ఆయోగ్ ఇటీవల దార్శనిక పత్రం విడుదల చేసిన సందర్భంగా ఆ సంస్థ ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్, సభ్యుడు రమేశ్ చంద్ రైతుల రుణమాఫీ నిష్ఫలమనే రీతిలో వ్యాఖ్యానించారు. వీరు గతంలోనూ ఇటువంటి అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అందుకు కారణాలను తమ వ్యాసాల్లో వివరించా రు. చాలామంది నాయకులు యథాలాపంగా ఓట్ల కోసం రుణమాఫీ చేస్తున్న తీరుపట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయే తప్ప కేసీఆర్ ప్రవేశపెట్టిన సమగ్ర వ్యవసాయ వ్యూహం పట్ల ఎటువంటి ఆక్షేపణల్లేవని చాలామంది నిపుణులు వెల్లడించిన అభిప్రాయాలను గమనిస్తే అర్థమవుతుంది. పరిశ్రమలకు ఎన్ని రాయితీలు ఇచ్చినా అభ్యంతరం చెప్పని కొందరు ఆర్థికవేత్తలు రైతులను ఆదుకోవడాన్ని మాత్రం జీర్ణించుకోలేరు. మరికొందరు నిపుణులు తప్పుడు అవగాహనతో, ముందే ఏర్ప రుచుకున్న వ్యతిరేకతతో రుణమాఫీ విధానంలో లోపాలను వెదుకుతున్నారని కూడా తెలుస్తుం ది. రుణమాఫీ తాత్కాలిక ఉపశమనమే తప్ప పరిష్కారం కాదనేది ఒక వాదన. కానీ తెలంగా ణ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాలను ప్రవేశపెడుతూనే దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన రైతుకు ఈ తక్షణ ఉపశమనాన్ని కలిగిస్తున్నది. తక్షణం రైతులను గట్టెక్కించకపోతే, శాశ్వత పరిష్కారా లు కూడా ఆచరణ సాధ్యం కాదు. రైతుల్లో పదిహేను శాతం మాత్రమే బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారని, మిగతావారు వడ్డీ వ్యాపారుల దగ్గర అప్పులు తీసుకుంటున్నారని అందువల్ల రుణమాఫీ వల్ల కొద్దిమందే లబ్ధి పొందుతారని, ఖజానాపై భారం పడుతుందని వాదిస్తున్నారు. ప్రైవేట్ వ్యాపారుల దగ్గర తీసుకున్న వారిని గుర్తించి రద్దుచేయడం అసాధ్యం. వారికి లబ్ధి కలుగడం లేదంటూ, బ్యాంకుల దగ్గర తీసుకున్న వారిని వదిలేయడం భావ్యం కాదు. పదిహేను శాతం రైతులకు రుణమాఫీ చేయడమే భారం అంటున్నప్పుడు, అందరికీ చేయడం మరింత భారం కాదా? ఒకవైపు బ్యాంకుల దగ్గర తీసుకున్నవారిని ఆదుకుంటూనే, మిగతావారిని బ్యాంకుల పరిధిలోకి తేవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలనేది తెలంగాణ ప్రభుత్వ వ్యూహం. కాగ్ కానీ, నీతి ఆయోగ్ కానీ శాశ్వత పరిష్కారాలను కాకుండా, తాత్కాలిక ఉపశమనాలను మాత్రమే తప్పుపడుతున్నాయని గమనించాలె. ఆర్థికవేత్తలు, వ్యవసాయవేత్తలు తమ పరిధిలోనే ఆలోచిస్తారు.

### వై,సి.పి. భీమిలి రూరల్ మండల అధ్యక్షులు చెల్లూరి పైడప్పుడు

భీమునిపట్నం : భీమిలి రూరల్ మండల అధ్యక్షులు గా దాకమర్రి పంచాయితీ మాజీ ఎం.పి.టి.సి డి.సి.సి.బి .డైరెక్టర్ మజ్జివలస పి.ఎ.సి ఎస్. అధ్యక్షులు చెల్లూరి పైడప్పుడు కు నియామక పత్రం సమన్వయ కర్త అక్కరమాని విజయనిర్మల అందజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దబాబు, వరహాల రాజు లు పూలమాలలు వేసి అభినందనలు తెలియజేసారు. ఇందులో అక్కర మాని వెంకటరావు ,, కంటుబుక్త రాంబాబు, రాష్ట్ర,జిల్లా,నాయకులు,,సుంకర గిరిబాబు ,గాడు శ్రీను, మద్దీల రమణ,చిల్ల వెంకటరమణ,,నమ్మి వెంకటరావు, తదితర నాయకులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

### చంద్రన్నభీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : భీమిలి డివిజన్ 15వ వార్డులో మృతి చెందిన వాడమొదలు పార్వతి కి చంద్రన్నభీమా పరిహారం రూ. 30వేలు మంజూరు కాగా ముందుగా రూ. 5వేల బాండ్ ను ఆమె కుమారుడు వాడమొదలు రమణకు భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు, అందజేశారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం వలన దేశంలో నే నెంబర్ 1 స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నాదని చెప్పారు. చంద్రన్నభీమా ప్రతీ ఒక్కరూ చేయించు కోవాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో భీమా మిత్ర పోతిన. వెంకటలక్ష్మి, టిడిపి నాయకులు కాసరపు నాగరాజు, గిడుతూరి శ్రీనివాసరావు,జన్మభూమి కమిటీ సభ్యులు,గూడపు రాజు, శంకర్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య సముదాయం కేటాయింపుల్లో కోట్ల అవివనీతిపై చర్యలు ఏవీ?: వైయస్సార్ నేత మజ్జి శ్రీను



విజయనగరం: చిపురుపల్లి గ్రామ పంచాయితీ పరధిలో జరుగుతున్న భారీ అవినీతి అక్రమాలపై తక్షణం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు(చినశ్రీను), విజయనగరం పార్లమెంటు నియోజకవర్గం పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్‌లు జిల్లా కలక్టరును కోరారు. సోమవారం కలక్టరు కార్యాలయంలో జరిగిన పిర్యాదుల విభాగంలో వారు కలక్టరుకు వినతిపత్రం అందించారు.చీపురుపల్లి గ్రామ పంచాయితీలో నిర్మించిన వాణిజ్య సముదాయం షాపులు కేటాయింపులుతో పాటు అద్దెలు చెల్లింపులలోను సుమారు మూడుకోట్లు రూపాయలుపైగా పంచాయితీ ఆదాయానికి గండి పడిందని ఈ లావాదేవీలలో పంచాయితీ సర్పంచ్‌తో పాటు కార్యదర్శి కుమ్మక్క య్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బి.వో.టి. పద్దతిలో 2009లో నిర్మించిన షాపులు ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం ఒక్కొక్క షాపునకు పదిహేను వేలు రూ॥లు చొ॥న 30 షాపులకు 4,50,000లు 2009 నుండి 2016 వరకు అనగా 7సం॥లకుగాను సుమారు 3,78,00, 000/-లు ఆదాయం గ్రామపంచాయితీకి రావలసి ఉండగా సర్పంచ్, కార్యదర్శిల అక్రమాలతో గ్రామపంచాయితీ ఆదాయంనకు సుమారు 3కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. షాపుల యజ మానులునుండి వసూలు చేసిన అద్దెలకు రశీదులు కూడా ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారని పిర్యాదు చేశారు. మాజీ ఎమ్మెల్యే గద్దెబాబూరావు సుమారు కోటిరూపాయలువిలువ కలిగిన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించారని ఈ అక్రమంపై సర్పంచ్, కార్యదర్శి ఎటువంటి చర్యలు చేపట్టక ఆక్రమణదారు గద్దెబాబూరావు నుండి పదిలక్షల రూపాయలు లంచంగా పొందినట్లు పిర్యాదు పత్రంలో పేర్కొన్నారు. చీపురుపల్లి పంచాయితీ పరిధిలో జరిగిన ఈ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవా లని వారు కోరారు.చీపురుపల్లి , గుర్ల, గరివిడి మండ లాలలో సోనామసూరి పండించే రైతులు నుండి సోనామసూరి ధాన్యం కొనుగోలు చేయాలని మజ్జి శ్రీనివాస రావు, చంద్రశేఖర్‌లు కలక్టరును కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు అంబళ్ల శ్రీరాములు నాయుడు, చనమల్ల వెంకటరమణ, కె.వి.సూర్య నారాయణ రాజు, ఎం.ఎల్.ఎన్.రాజు,ఇప్పిలి అనంత, వలిరెడ్డి శ్రీనివాసులు నాయుడు, పతివాడ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం



అనకాపలి : వేల్పుల వీధి సీతారామ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి క్లాసిక్ అన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ మెన్ అండ్ వుమెన్ పోటీలను నిర్వహించారు. జయదుర్గా, జయజయదుర్గా వేల్పుల వీధి యూత్ నేషనల్ పవర్ లిఫ్టర్ జి.నీలా , విశాఖ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జ రిగాయి. జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారామ్ ఈ పోటీలకు ఆర్థిక సహాయం అందజేసారు. ముందుగా ఈ పోటీలను సీతారాం జ్యోతిప్రజల్వన చేసి ఈ పోటీలను ప్రారంభించారు.అధిక సంఖ్యలో క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు.

ఏపి పవర్‌లిఫ్టింగ్ రాష్ట్ర సెక్రటరీ సకల కోటేశ్వరరావు, జిల్లా సెక్రటరీ మజ్జి ప్రభాకర్ పర్యవేక్షణలో ఈ పోటీలు జరిగాయి. పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసారు. అదే విధంగా ఇటీవల అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తృతీయ స్థానం సాధించిన దొండా కుసుమ, జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాజ నాల పూర్ణను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో రిఫరీ బాబి, అసోసియేషన్ సభ్యులు డి రామారావు, మద్దాల కూర్మారావు,ఏ కృష్ణాజీ, రాజనాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి పథకాలను పటిష్టంగా అమలు పర్చాలి

### జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు



విశాఖపట్నం : ఎస్‌సిల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలుపర్చి ఎస్‌సిలకు న్యాయం చేయాలని జాతీయ ఎస్‌సి కమిషన్ సభ్యులు కె.రాములు జిల్లా అధికారులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో అన్ని శాఖల జిల్లా అధికారులతో ఆయన సమావేశమై శాఖల వారీగా అపరిష్కృతంగా నున్న పలు ముఖ్యాంశాలపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జేసీ జి.సృజన, జేసీ-2 ఎ.సిరి, పి.బసంత్, తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 2019లో టీడీపీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు కృషి చేయాలి

### అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్



నర్సీపట్నం : 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు కృషి చేయాలని అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ అన్నారు. సోమవారం నర్సీపట్నం కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఎన్నడూ లేనివిధంగా మొట్ట మొదటిసారిగా నర్సీపట్నం నియోజకవర్గం బూత్ కన్వీనర్ల శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా నాయకత్వ శిక్షణ శిబిరంను కుప్పంలో నిర్వహించారని, అదే స్థాయిలో నర్సీపట్నంలో నిర్వహిస్తున్నామని అన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ఉన్న 262 మంది బూత్ కన్వీనర్లకు స్మార్ట్ ఫోన్ లో పంపిణీ చేశామన్నారు. స్మార్ట్‌ఫోన్‌లో ఉపయోగించి ఎన్నికలను సులభతరం చేసుకోవడానికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ, నర్సీపట్నం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, నాతవరం మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, నియోజకవర్గ బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు

### జిల్లా ఎస్పీ జి. పాలరాజు,

విజయనగరం: జిల్లా కేంద్రంలో ఎస్పీ కార్యాయలంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాల వేదికలో వివిధ మండలాలనుంచి 19 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి జిల్లా ఎస్పీ జి.పాలరాజు సంబంధింత అధికారులతో చర్చించి పరిష్కార దిశగా ఆదేశాలు జారీచేశారు. విజయనగరం పట్టణం గాజులరేగకు చెందిన పార్వతమ్మ ఎస్పీఫిర్యాదు చేస్తూ తనకు హరిబాబు అనే వ్యక్తితో వివాహం అయినట్లు, వారికి ఒక అబ్బాయి జన్మించినట్లు, అప్పటినుండి తనను, తన అబ్బాయిని సరిగా చూడటం లేనందున, తన భర్తపై కోర్టులో మనోవర్తి కేసు నడుస్తుందని, కాని తనకు ఎటువంటి మనోవర్తి ఇవ్వడం లేదని, తనని, తన కుమారుడిని వేధిస్తున్నారని, న్యాయం చెయ్యాలని కోరారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఫిర్యాదికి న్యాయం చెయ్యాలని 2వ పట్టణ సిఐని ఆదేశించారు.విజయనగరం పట్టణం కొత్తపేటకు చెందిన కె.కుమారి శ్రీదేవి ఎస్పీకి ఫిర్యాదు చేస్తూ ఆమె కొత్తపేటలో సాయి అనే వ్యక్తి యొక్క ఇంటిని తనఖాకు నిమిత్తం రూ.1,20,000/- లుఇచ్చి అగ్రిమెంటు వ్రాసుకున్నట్లు, ఇప్పుడు ఇంటిని ఖాళీచేస్తున్నట్లు, తిరిగి తనఖానిమిత్తం తీసుకున్న మొత్తాన్ని చెల్లించకుండా కాల యాపనచేస్తున్నారని న్యాయం చేయమని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ ఇరువురిని పిలిచి దర్యాప్తు చేసి న్యాయం చెయ్యాలని విజయనగరం 2వ పట్టణ సిఐని ఆదేశించారు.విజయనగరం పట్టణానికి చెందిన వి.నారాయణ మూర్తి ఎస్పీ ఫిర్యాదు చేస్తూ తన ఇంటిని,కొంత ఖాళీ స్థలాన్ని మురళీకృష్ణ అనే వ్యక్తి మోసం చేసి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, న్యాయం చెయ్యాలని కోరినారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎస్పీ డాక్యుమెంట్లు పరిశీలించి విచారణ చేయాలని ఆదేశించారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని సోమవారం వివిధ ప్రముఖులు దర్శించుకున్నారు స్వామివారిని చెన్నై హైకోర్టు జడ్జి జస్టిస్ ఎస్ ఎం సుబ్రమణ్యన్ సతీసమేతంగా స్వామిని దర్శించుకోగా విశాఖ డి ఎఫ్ ఓ సెల్వన్ ఐ ఎఫ్ ఎస్ మరియు విశాఖ జూ క్యూరేటర్ యశోదాభాయ్ ఐ ఎఫ్ ఎస్ కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయం ప్రకారం ఆలయంలోనికి స్వాగతం పలుకగా అంతరాలయంలో అర్చకస్వాములు వీరి గోత్రనామములతో అర్చనలు జరిపారు అనంతరం కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు బేడామండపంలో వైదికులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదములు అందజేశారు

## గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

అనకాపల్లి : పట్టణంలో విజయరామరాజు పేట గౌరీ పరమేశ్వరుల పండుగ సందర్భంగా సారె ఊరెగింపు నిర్వహించారు. జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం, ప్రముఖ వైద్యులు డా,, సత్యవతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్థానిక మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీ పరమేశ్వరులకు పలు రకాల పిండి వంటలను తయారు చేసి గౌరీ పరమేశ్వరులకు సారెగా సమర్పించారు. అలాగే ఈ సారెను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మవరంలో తాగునీటికి కటకట

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధి ధర్మవరంలోని పలు ప్రాంతల్లో మూడు రోజులుగా కుళాయిలు బంద్ కావడంతో తాగునీటి సమస్యను ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పైపులైన్లు మరమ్మత్తులకు గురవడంతో ఆధునీకరణ పనులు చేపడుతున్న దృష్ట్యా నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. అందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ తాగునీటి విభాగం అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.దీంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులకు పడాల్సి వస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పైపు పనులు జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా పూర్తి స్థాయిలో నీటి సరపరా చేయాలని కోరుకుంటున్నారు.

## పివీ సేవలను స్మరించుకుందాం

అనకాపల్లి ... మాజీ ప్రధాని మంత్రి పివి నరసింహారావు చేసిన సేవలను స్మరించుకుందామని, సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోరిబిల్లి పరి అన్నారు. పట్టణంలో బైపాస్ రోడ్డులో ఉన్న కాంగ్రెస్ నాయకులు పరుచూరి భాస్కరరావు క్యాంపు కార్యాలయంలో ఆదివారం మాజీ ప్రధాని పివి నర్సింహారావు 14 వ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ముందుగా పివి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం రాష్ట్ర కాంగ్రెస్ సేవాధళ్ నాయకులు కోరిబిల్లి పరి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి కోటి, కరణం నాయుడు, కె. నగేష్, కరణం శ్రీను, ఎల్. హరీష్, ఎం. ప్రసాద్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం

భీమునిపట్నం : భీమిలి నియోజకవర్గం లో పద్మనాభం,భీమిలి రూరల్ , ఆనందపురం, మండలాలు ని కరువు మండలాలు గా ప్రకటించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ కు ,వై.సి.పి. పార్లమెంటు అధ్యక్షులు తైనాల విజయకుమార్ , భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల తదితరులు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో మూడు మండలాల అధ్యక్షులు కంటుబుక్త రాంబాబు, బంక సత్యం, చెళ్ళూరి పైడప్పుడు, నాయకులు బోని బంగారు నాయుడు, జీరు సుజాత తదితర నాయకులు పాల్గొన్నారు.

## 18వ వార్డు గొల్లవీధిలో టి.డి.పి సభ్యత్వాలు

భీమునిపట్నం భీమిలి డివిజన్ 18వ వార్డు గొల్లవీధిలో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వాలు ప్రారంభించారు . మొదటి సభ్యత్వం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారోజు సత్యవర్రపసాద్ కి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు, ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ అందజేసారు. ఈ సందర్భంగా గంటా.నూకరాజు మాట్లాడుతూ పేదవారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు తెలుగుదేశం ప్రభు త్వం ప్రవేశ పెట్టిందని అందులో చంద్రనాభీమా, చంద్రన్నపెళ్లికానుక, 50సంవత్సరాలు కె మత్స్యకారులకు పింఛన్లు, డప్పు కార్మికులకు, ఒంటరి మహిళలకు గీత కార్మికులకు పింఛన్లతో పాటు వివాహిత, వృద్ధాప్య మరియు దివ్యాశీగుల పింఛన్లు అందజేస్తున్నారని, ప్రస్తుతం దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో మన రాష్టం ఉందని చెప్పారు. వీటితో పాటు రైతు రుణమాఫీ, తో పాటు డ్వాక్రా రుణాలు అందజేస్తున్నారని అన్నారు ప్రతీ ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో 100 రూపాయలు చెల్లించి క్రియాశీల సభ్యులుగా చేరాలని, సభ్యత్వంతో పాటు 2 సంవత్సరాలుకి ప్రమాద జీవిత బీమా ఉన్నాదని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో 18వ వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు మారోజు సంజీవకుమార్, డింగి సత్యనారాయణ, గండిబోయిన పోలిరాజు, నాయకులు నెక్కిళ్ళ వెంకటరావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చురకల రమణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గిడుతూరి శ్రీనివాసరావు, డెక్కతి సూర్యనారాయణ, గూడుపు రాజు, గండి రాజు, పూతి శంకర్ రెడ్డి, కృష్ణారావు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మేజిక్ బస్ వాలంటీర్ల న్యూఇయర్ వేడుకలు

భీమునిపట్నం : భీమిలి డివిజన్ స్థానిక ఎగువపేట కమ్యూనిటీ హాల్ లో మేజిక్ బస్ వాలంటీర్లు న్యూఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 130 మందికి సర్టిఫికేట్ లు అందజేసారు చేశారు. ఈ సందర్భంగా మేజిక్ బస్ వాలంటీర్ల మేనేజర్ కృష్ణ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలని ఈ సంస్థ ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి జూనియర్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ జి.నూకరాజు, భీమిలి ఎస్.ఐ శ్రీను, లాఆర్డర్ ఎస్.ఐ శ్రీనివాస్, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, టీడీపీ నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన పీలా

అనకాపల్లి : సోమవారం గాంధీ నగర్ పార్క్ వీధిలో 35 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన సిమెంట్ రోడ్లు కాలువలు ప్రియతమ నాయకులు పీలా గోవింద్ సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సూపర్డెంట్ ఇంజనీర్ జోనల్ కమిషనర్ రాము తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు మల్ల సురేంద్ర రోడ్డు జోగినాయుడు రత్నకుమారి దొడ్డి రమణ గోల్డ్ వాసు పలక సత్యనారాయణ ఎల్లపు లోకేశ్వరరావు ఎల్లంకి సత్తిబాబు లక్ష్మీనారాయణ అమ్మ దేవుడమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## నూకాంబికాను దర్శించుకున్న ఎండోమెంట్ కమీషనర్

అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారిని ఎండోమెంట్ కమీషనర్ ఎమ్ పద్మ దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కమీషనర్‌కు, ఆలయ సహాయ కమీషనర్ సుజాత పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొణతాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



సబ్బవరం : మండల కేంద్రంలోని మూడురోడ్ల కూడలి దరి రమా వైన్స్ దగ్గరలో గుర్తి తెలియని ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సబ్బవరం పోలీసులు ఆ మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఇచ్చిన వివరాలు ఇలా వున్నాయి. రమావైన్స్ దగ్గరలో గుర్తు తెలియని ఒక యువకుడు (30) సంవత్సరాలు మృతి చెందాడని తెలుసుకుని సోమవారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని తెలిపారు. ఇది ఆత్మహత్య లేక ఎవరైనా హత్య చేశారా అనే కోణంపై దర్యాప్తు చేస్తామని విలేకర్లకు తెలిపారు. ఈ మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

# చంద్రన్న కానుకలు పంపిణీ



అచ్యుతాపురం : పండుగలు అందరు ఆనందంగా జరుపుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చంద్రన్న కానుకలు ప్రవేశపెట్టారని మండల టిడిపి నాయకులు కూండ్రపు వెంకునాయుడు అన్నారు .సోమవారం ఆయన టిడిపి నాయకులు కూనిశెట్టి రమణ తో కలిసి మండల కేంద్రమైన అచ్యుతాపురంలో చంద్రన్న క్రిస్మస్ ,చంద్రన్న సంక్రాతి కానుకలు పంపిణి చేశారు . ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ సీఎం చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్న ప్రస్తుతం ఈ పతకాలుతో ఎంతో మంది లబ్ధి పొందుతున్నారన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాసేవకుడు పోతినాయుడు



పరవాడ: మండల కేంద్రమైన పరవాడలో ఉన్న వీధులలో గల కాలువలపై అంచెలంచెలుగా ప్రతినిధి పయిల పోతునాయుడు గారి ఆధ్వర్యంలో మరియు స్థానికుల సహకారంతో కాలువలపై మూతలు సోమవారము వేసారు. ఇందులో భాగంగా పైల అప్పారావు గారి ఇంటి దగ్గర నుండి రెడ్డి సిమ్మినాయుడు గారి ఇంటి వరకు కాలువలకు ఇరువైపులా 40 సిమెంటు పలకలు వేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ పైల హరీష్, గెడ్డం రమణ, డెక్క చెల్లారావు, పైల కనకా రావు, బండారు వెంకట రమణ, గండి ఈశ్వరరావు, లాలం సన్యాసిరావు, పోతల చిన్ని, పైల ప్రసాద్, పైల రేగారావు, బొడ్డు సన్యాసినాయుడు మరియు శ్రీ కల్కి మానవ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## పెరియర్ ఆశయాలే ఆదర్శం

విజయనగరం:పీడిత ప్రజల మానాభిమానాల పరిరక్షణ కోసం హక్కుల కోసం సుదీర్ఘపోరాటాలు చేసి కుడిఅరసు అనే పత్రిక ద్వారా కూడా పోరాటాన్ని జరిపిన పెరియర్ ఆశయాలే అందరికీ ఆదర్శమని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి గోకా రమేష్ అన్నారు. స్థానిక సమితి కార్యలయంలో సోమవారం పెరియర్ 46 వర్ధంతి సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఉదార ఆలోచానా సంఘం, హేతువాద, సత్యాన్వేషుకుల సంఘాలను స్థాపించి వివిధ దేశాల్లో పర్యటించి దళత హక్కులపై అవగాహన కల్పించి పోరాటాలకు సింసిద్ధం చేసిన పెరియర్ బాల్య వివాహాలపై నిరసన వ్యక్తం చేవారని అన్నారు. సంద్రాయ వివాహ వ్యవస్థపై విల్లుఎక్కుపెట్టి వేవలం పూలదండలు మార్చుకునే విధానానికి నాంది పలికారని అన్నారు.

**File No.REV-ULCOSLM(NOC)/358/2018-SA2(ULC2)-VSKPCO**

ఎస్.ఎల్.నెం.3014/2018/ సీ.స.14/12/2018 — జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, విశాఖపట్నం

### పత్రికా ప్రకటన

**విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ దుడ్డు మురళీకృష్ణ, (తండ్రి సాంబమూర్తి) ఈ క్రింద పట్టికలో తెలిపిన స్థలమునకు 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.**

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (చ.మీటర్) |
|---|---|---|
| తుంగ్లం | 102/2D1A | 334 |

**పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.**

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగము
విశాఖపట్నం.

ద్విచక్ర వాహనం ఢీ కొని

# మహిళకు తీవ్ర గాయాలు



కంచరపాలెం : కంచరపాలెం ఐ.టీ .ఐ కూడలి జాతీయ రహదారిపై రహదారి దాటుతున్న మహిళకు తీవ్రగాయా లయ్యాయి. ప్రమాదానికి సంబందించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి .ఐ.టీ .ఐ కూడలి వద్ద నివాసముంటున్న గొల్ల విజయమ్మ ( 60 ) వ్యక్తి గత పనిమీద సోమవారం ఉదయం 11 సమయంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఎదురుగా జాతీయ రహదారి దాటుతున్న సమయంలో తాటిచెట్లపాలెం నుండి ఎన్ .ఏడీ కూడలి వైపుగా వెళ్తున్న ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ఆమే తలకి, కుడి కాలికి తీవ్ర గాయలు కావడంతో అప్పటికే అక్కడ విదులు నిర్వహిస్తున్న కంచరపాలెం పోలీసు లు 108 సమాచారమందించి ఆమెను సమీప ఆస్పత్రికి తరిలించారు.

అనాథ పిల్లలకు

# నోట్ పుస్తకాల పంపిణీ



కంచరపాలెం : జీవీఎంసీ పరిది ఊర్వశి కూడలి వద్ద నున్న సేవ సమాజం లో ఆశ్రయం పొందుతున్న అనాధ పిల్లలకు 1989 బ్యాచ్ కు చెందిన కే.కోలని పోర్ట్ హై స్కూలు పూర్వ విద్యార్థులు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ మేరకు ఆత్మీయ సమావేశంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు సేవ సమాజం లో పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పోర్ట్ హై స్కూలు పూర్వ విద్యార్థులు, సేవ సమాజం సభ్యులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# అప్పన్నహుండీ లెక్కింపు 1 కోటి 10 లక్షల భారీ ఆదాయం



సింహాచలం : శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి వారి హుండీ లెక్కింపు సింహగిరిపై సోమవారం దేవస్థానం అధికారులు చేపట్టారు భక్తులు 24 రోజులుకు గాను కోటి పది లక్షల ఆరు వేలు రూపాయలు నగదురూపంలో చేకూరగా బంగారం 0.107. 000 గ్రాములు వెండి 8.470.000 కేజీ లు విదేశీ కరెన్సీ యూ ఎస్ 247డాలర్లు బాంక్ అఫ్ మలేషియా 74 ఆర్ ఎం సింగపూర్ 18డాలర్లు కువైట్ సెంట్రల్ బ్యాంక్ 10 దినర్స్ కతర్ సెంట్రల్ బ్యాంక్ 1 రియద్స్ యూ ఏ ఈ 10 ఆరమ్స్ సౌదీ అరేబియా 4 రియద్స్ చేకూరాయి ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది మరియు స్వచ్చంద సేవకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వర్తకసంఘం ప్రెసిడెంట్‌గా శేఖర్‌రెడ్డి



పరవాడ: 56వవార్డు లంకెలపాలెంలో గల వర్తక సంఘం నూతన ప్రెసిడెంట్ గా బి.చంద్రశేఖర్ రెడ్డి ఎంపిక అయ్యారు. అనంతరము అయన మాట్లాడుతూ నిరంతరము వర్తక సంఘము శ్రేయస్సు కోసము పాటు పడుతాను అని ఈ సందర్భంగా అయన అన్నారు.

# 13 వ రోజుకు చేరిన దీక్షలు

అనకాపల్లి : అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు సోమవారం నాటికి 13 వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో గ్రామానికి చెందిన రైతులు పలువురు కుర్చున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై మమకారం లేనందునే తాము చేస్తున్న ఆందోళనకు సరైన రీతిలో స్పందించడం లేదన్నారు. అర్హులైన వారందరికీ పరిహారం ఇచ్చే అవకాశం ఉన్నా కావాలనే జాప్యం చేస్తున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యే పీలా గోవిందు దుర్మార్గాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వమన్నారు. వెంటనే ప్రభుత్వం దిగి వచ్చి అర్హులైన రైతులకు న్యాయం చేయకపోతే ముఖ్యమంత్రి ఎదుట ఆందోళన చేపట్టైనా పరిష్కారం సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కశింకోట జనసేన నాయకులు ఉత్తాడ రామరాజు, ఐ. నాయుడు, అనకాపల్లి నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, కాండ్రేగుల సునీల్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, భరణికాన ముత్యాలు, ఉరుకూటి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం

# వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సూర్యప్రకాష్



వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సూర్యప్రకాష్

సబ్బవరం : మండలంలోని గొటువాడ గ్రామం దరి దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయ ఉపకులపతిగా సోమవారం ఎస్.సూర్యప్రకాష్ నూతనంగా బాధ్యతలు స్వీకరిం చారు. గతంలో ఈ యూనివర్శిటీలో వైస్ ఛాన్సలర్‌గా పనిచేసిన వి.కేశవరావు పదవీ విరమణ చేయగా ఎస్.సూర్యప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. వైస్ ఛాన్సలర్‌గా పదవీ బాధ్యతలు స్వీక రించిన సూర్యప్రకాష్ మహారాష్ట్ర ఔరంగాబాద్‌లో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలలో ఉపకులపతిగా విధులు నిర్వహిస్తూ బదిలీ అయ్యారు. బాధ్యత స్వీకరించిన సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఎస్.సూర్యప్రకాష్ మాట్లాడుతూ బాధ్యతను సక్రమంగా నిర్వహి స్తానని, దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాల యాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని, అభివృద్ధి పథంలో నడిపి స్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఛాన్సలర్ వి.కేశవ రావు, పీఆర్వో విశ్వచంద్ర, న్యాయ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ కానుకలు పంపిణీ



భీమునిపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చంద్రన్న క్రిస్మస్ కానుకలు భీమిలి, తగరపువలస, భీమిలి రూరల్ మండలంలో పంపిణీ చేశారు. భీమిలి లో డివిజన్ అధ్యక్షులు గంటా. నూకరాజు, కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, తగరపువలస లో 7వ డిపోలో డివిజన్ అధ్యక్షులు కొప్పలరమేష్, అదేవిధంగా రూరల్ మండలం రేఖవానిపాలెంలో ఎం.పి.పి యరబాల కృష్ణ వేణి లు ఈ క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగ చేసుకొనే ప్రతీ పేదవారు పిండివంటలు వండుకోవాలనే ఉద్దేశ్యం తో ఎనిమిది రకాల కానుకలు ఇస్తున్నట్లు తెలిపారు. హిందువులకు చంద్రన్న సంక్రాంతి కానుక,క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుక,అదేవిధంగా ముస్లింలకు రంజాన్ తోఫా పేరుతో ఈ కానుకలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో .టి.జయ, టీడీపీ నాయకులు కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు,మారోజు సంజీవ్ కుమార్, పోలిరాజు, కొక్కిరి అప్పన్న, జలమడుగుల మురళి,కోసూరి రాంబాబు, తమ్మిన సూరిబాబు, రవ్వ వెంకటరావు, కొప్పలకృష్ణ, మాదాబత్తుల త్రినాథ్,తమ్మిన శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



భీమునిపట్నం : స్థానిక ఆంధ్రప్రదేశ్ క్రిష్టియన్ అసోసియేషన్ నేరెళ్ళవలస కోలనీ ప్రార్ధనా మందిరం ఆధ్వర్యంలో స్థానిక అప్పికొండ వీధిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు హాజరు అయ్యారు ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పాప పరిహారం కోసం తన రక్తాన్ని చిందించిన ఏసు క్రీస్తు త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవలసిన అవసరం ఉందని, ప్రపంచ మానవాళి కోసం ఏసుప్రభువు తన రక్తాన్ని చిందించారని తెలిపారు. అనంతరం అడ్వకేట్ ప్రభాకర్ రెడ్డి తన సందేశాన్ని అందించారు. పాస్టర్ ఎస్.వి.పి.డి ప్రభాకర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు , నృత్య ప్రదర్శినలు ఆహుతులను అలరించాయి. అనంతరం చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు వి.డి జయకుమార్, ఎం.జానీ, జి. ఐజాక్, గంటా సురేంద్ర, టీడీపీ నాయకులు గొలగాని నరేంద్ర కుమార్, కనకల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే టీడీపీ ధ్యేయం

**స్థానిక ఎమ్మెల్యే బండారు**



పరవాడ: అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే తెలుగుదేశం పార్టి ద్యేయమని స్థానిక శాసన సభ్యులు బండారుసత్యనారాయణమూర్తి అన్నారు.సోమవారము స్థానిక తహశీల్దార్ కార్యలయంలో క్రిస్మస్ కానుకలపంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానికశాసనసభ్యులు బండారుసత్యనారాయణ మూర్తిహజరై అయన చేతులు మీదగా పంపిణీ చేసారు.

అనంతరము అయన మాట్లడుతూ పండుగరోజున నిరుపేదప్రజలు ఎవరు పస్తులుఉండకూడదుని ఉద్దేశంతో చంద్రన్న క్రిస్మస్ కానుకలు పంపిణీకార్యక్రమం చేపట్టారని ఈసందర్భంగా అయన అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, పరవాడ తహశీల్దార్ కెవివి శివ,గొర్లివానిపాలెం తాజామాజీ సర్పంచ్ గొర్లికనకారావు, వెన్నెలపాలెం ఎంపిటిసిసభ్యులు పైలసన్యాశిరావు, ఇ.బోనంగి మాజీఉపసర్పంచ్ బుగిడి గోవింద,మండల టిడిపి ప్రదాన కార్యదర్శి పైలరామచంద్రరావు, జన్మభూమి కమిటిమెంబర్ రెడ్డిశ్రీనువాసురావు, బండారుసత్యనారాయణ (రేషన్ డిపో), మరియు మండలములోగల ఎంపిటిసిలు,మాజీసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్‌కు ఉపాధ్యాయులు

కొయ్యూరు : ఎన్ఐఇ ప్రతిష్టాత్మక ఇన్‌స్టూట్, సింగపూర్‌లో ఐదు రోజుల పాటు పాఠ్యాంశాల బోధనపై జరిగే శిక్షణ తరగతులకు ఇరువురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారని ఎపిఆర్ స్కూల్ గురుకులం ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. 13 జిల్లాల్లో ఉన్న అన్ని పాఠశాలల నుండి ఐదు సంవత్సరాల ఫలితాలతో ఎస్ఎస్‌సిలో మంచి ప్రతిభ కనపరిచిన తమ పాఠశాలను ఎంపిక చేయడం మాకు ఆనందంగా ఉందన్నారు. గత ఏడాది 10/10 గ్రేడింగ్ ఆధారంగా రాష్ట్రంలో 10 మంది ఉపాధ్యాయులను గుర్తించి ప్రభుత్వం కొయ్యూరు ఎపిఆర్ స్కూల్ గురుకులం నుండి ఇరువురి ఉపాధ్యాయులు ఎస్.నరిసింహమూర్తి, పిజిటి గణితం, వి.కస్తూర్బాయి, పిజిటి సోషల్ ఎంపికయ్యారన్నారు.

**WANTED**
- PERSONAL ASSISTANT
- CASHIER
- PHOTO GRAPHER CUM DESIGNER
- OFFICE ASSISTANT
- MARKETING EXECUTIVES

9394293547

**IN THE HONOURABLE COURT OF THE Vth ADDITIONAL SENIOR CIVIL JUDGE : VISAKHAPATNAM**
**O.S.1044/2018**

**Between :**
**State Bank of India, RACPC-II, situated at N.A.D. Kotha Road, Visakhapatnam, represented by its Manager ...Plaintiff**

**And :**
**1.Sri. Ravulapalli Rajiv Krishna**
**2. Sri. Ravulapalli Lakshmana Rao ...Defendants**

**NOTICE TO DEFENDANTS**

**To)**
**1) Sri. Ravulapalli Rajiv Krishna, S/o. Lakshmana Rao, D.No.39-732/5, Flat No.105, Vijaya Lakshmi Apts, Muralinagar, Visakhapatnam-530007.**
**2) Sri. Ravulapalli Lakshmana Rao, S/o.Not Known D.No.39-732/5, Flat No.105, Vijaya Lakshmi Apts, Muralinagar, Visakhapatnam-530007.**

Take notice that the above named plaintiff Bank filed the suit against both of you for recovery of **Rs. 8,20,779/-(Rupees Eight Lakhs Twenty Thousand Seven Hundred and Seventy Nine Only)** with interest and costs. The same is posted for your appearance before the captioned court on **31-01-2019 at 10-30 A.M.,** either in person or through an advocate. Failing which you will be set exparte and the matter will be decided in your absence on merits.

Visakhapatnam
Date: 21-12-2018

**A.PRASADA RAO**
**Advocate**
**Visakhapatnam.**

### పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ శ్రీ **ఎర్నిమాంబ నర్సరీ మేనేజ్‌మెంట్** పార్టనర్ అయిన శ్రీ **రాజుబాబు పట్నాయక్,** వయస్సు 40 సం. (ఆధార్ నెం. 408791604179) తండ్రి కృష్ణ పట్నాయక్, అడ్రస్ ఎన్ఏడి రోడ్డు, సంజీవయ్య నగర్, డోర్ నెం. 58-17-4/1రు గారికి విజయనగరం జిల్లా మెంటాడ మండలం మీసాలపేట గ్రామం కాపురస్తులు పెంటయ్యగారి కుమారుడు **1. మహంతి సీతారాం,** (ఆధార్ నెం. 411755678337), **2. భార్య మహంతి నారాయణమ్మ,** (ఆధార్ నెం. 269771318956), వీరి కుమారులు **3. మహంతి వెంకట రమణ** (ఆధార్ నెం. 791579309189), **4. మహంతి గౌరి,**(ఆధార్ నెం. 779064771867). వీరు ఈ దిగువ తెలిపిన సరిహద్దులలోని జిరాయితీ మెట్టు ఆస్తి క్రయం జరిపించుటకు క్రయపురోణి అగ్రిమెంట్ జరిపించినారు.

**ఆస్తి హద్దులు: సర్వే నెం. 7-9, విస్తీర్ణం 0.70 సెంట్లు, (మెట్టు), సర్వే నెం. 7-11, విస్తీర్ణం 0.17 సెంటు (మెట్టు), హద్దులు. తూర్పు: మీసాల లక్ష్మనాయుడు, బంగారునాయుడు తాలూకా జిరాయితీ మెట్టు. దక్షిణం: రోడ్డు. పడమర: శ్రీ ఎర్నిమాంబ నర్సరీ మేనేజ్‌మెంట్; ఉత్తరం: లోగిశ రామ చంద్రుడు, కలిశెట్టి అప్పలనాయుడు తాలూకా జిరాయితీ మెట్టు భూమి.**

మొత్తం 0.87 సెంట్ల భూమి. ఈ క్రయపురోణి ద్వారా ఖరారు కాబడినది. ఇదివరలో ఏమైనా క్రయపురోణి, అగ్రిమెంట్లు, లావాదేవీలు ఈ నోటీసు ద్వారా చెల్లుబాటునకు అవకాశం లేదు మరియు ఇతరులు పైన తెలిపిన వివరములకు సంబంధించిన భూమికి ఎటువంటి ఆక్షేపణలు, అబ్జక్షన్లు ఉన్న యెడల ఈ దిగువ తెలిపిన మా అడ్రసులో పబ్లికేషన్ తేదీ నుండి ఐదు దినముల లోపు స్వయముగా గాని ఫోను ద్వారా కూడా సంప్రదించగలరు. ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు గడువు తేదీ తరువాత అంగీకరించబడవు. తదుపరి నా క్లయింటు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిపించుకోగలరు.

**T.V.R. Murthy,**
**G.E. Prasad**
**Advocates**
**D.No. 31-7-64/1,**
**Dabagardens, Assam Gardens,**
**Visakhapatnam,**
**Ph. No. 9949233768.**

# వైఎస్సార్ టీయూ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా వామనరావు



విశాఖపట్నం: వైఎస్సార్ సిపి ట్రేడ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా 'శ్రమశక్తి' అవార్డు గ్రహీత జివిఎంసి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ జనరల్ వి.వి.వామన రావును నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.

విశాఖ నగరంలో ట్రేడ్ యూనియన్ నాయకుల్లో తనకంటు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న వామనరావు నేతృత్వంలో ఎన్నో కార్మిక విజయాలు సాధించారు. ఉత్తర్వులు అందుకున్న వి.వి. వామనరావు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గౌతంరెడ్డి, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి, విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు తైనాల విజయకుమార్, నగర అధ్యక్షుడు మళ్ళా విజయప్రసాద్, తూర్పునియోజకవర్గ సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్‌యాదవ్ మరియు పార్టీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వామనరావు మాట్లాడుతూ వేలాదిమంది కార్మికులకు చేరువైనందున రాష్ట్ర ప్రభుత్వ ప్రతాష్టాత్మక శ్రమశక్తి అవార్డును అందుకున్నానని, జగన్ మోహనరెడ్డి కార్మికులకు, ఉద్యోగులకు అన్ని విధాలా న్యాయం చేస్తారనే నమ్మకంతో తాను ఉన్నానన్నారు.

# ఎం.వి.యాక్టు చట్టసవరణ బిల్లు రద్దుకై

## 2019 జనవరి 8,9 తేదీల్లో ఆటోల బంద్

విశాఖపట్నం: కేంద్ర కార్మిక సంఘాలు, ఉద్యోగుల, స్వతంత్ర పారిశ్రామిక ఫెడరేషన్ల జాతీయ సదస్సు 2019 జనవరి 8,9 తేదీలలో రెండు రోజుల దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చింది. సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్ఎంఎస్, ఐఎఫ్‌టియు, టియుసిసి, ఎఐఎఫ్‌టియు, ఎఐయుటియుసి, ఎఐసిసిటియు, యుటియుసి, ఎల్‌పిఎఫ్, వైఎస్ఆర్‌టియు, సేవా మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, టీచర్ల ఫెడరేషన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల్లోని యూనియన్లు, బ్యాంకు, ఇన్సూరెన్సు, పోస్టల్, బిఎస్ఎన్ఎల్, రక్షణ రంగాలలోని ఉద్యోగుల యూనియన్లు సదస్సులో పాల్గొన్నాయి. రాష్ట్రంలోని కార్మికులు, ఉద్యోగులంతా తమ ఉమ్మడి కోర్కెల పరిష్కారం కోసం ఈ సమ్మెలో పాల్గొనాలని, మోడీ మరియు చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని కోరాయి.

విశాఖలో సమ్మెను జయప్రదం చేసేందుకు ఈరోజు జగదాంబ వద్ద గల సిఐటియు కార్యాలయంలో అఖిలపక్ష ఆటోరిక్షా కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, నగర నాయకులు బి.జగన్, అఖిలపక్ష ఆటోరిక్షా కార్మిక సంఘాల నాయకులు డి.అప్పలరాజు, జి.వామనమూర్తి, కె.సింహాద్రి, కె.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఆటో కార్మికులపై అనేక చట్టాలు తెచ్చి కార్మికుల జీవనోపాధికి దెబ్బతీస్తున్నాయన్నారు. ఎం.వి.యాక్టు చట్టసవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం తెచ్చి డ్రైవర్‌కు మోయలేని భారాలు మోపుతుందన్నారు. ట్రాఫిక్‌పోలీస్‌వారు ఈ-చలానా పేరుతో ఒకవైపు, ఆర్టీఓ డిపార్టుమెంట్‌వారు అక్రమ కేసులు వ్రాసి ఆటో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఎం.వి.యాక్టు సవరణ బిల్లును రద్దు చేయాలని 2019జనవరి 8,9 తేదీల్లో జరిగే ఆటోల బంద్‌ను విశాఖపట్నంలోని ఆటో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు.

# జిల్లా స్థాయి టైక్వాండో పోటీల్లో

## యలమంచిలి క్రీడాకారులకు ఓవరాల్ చాంపియన్‌షిప్




యలమంచిలి: జిల్లాస్థాయి టైక్వాండో పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు 31 బంగారు పతకాలు సాధించి తమ సత్తా చాటారు. పట్టణంలోని కనకమహాలక్ష్మి ఆలయం వద్ద జరిగిన జిల్లా స్థాయి టైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో యలమంచిలి క్రీడాకారులు 31 బంగారు పతకాలు, 22 రజిత పతకాలు, 22 కాంస్య పథకాలు సాధించి మొత్తం 76 పథకాలతో క్రీడాకారులు ఓవరాల్ చాంపియన్‌షిప్ దక్కించుకున్నారు. ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. అచ్యుతరెడ్డి హాజరై విజేతలకు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి పట్టణంలో క్రీడకు 23 ఏళ్లుగా ఎంతో పేరు సాధించిందన్నారు. వచ్చే ఏడాది యలమంచిలి పట్టణంలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించేందుకు ప్రతిపాదన సిద్దం చేస్తామన్నారు. యలమంచిలిలో టైక్వాండో అకాడమీ ఏర్పాటుకు అసోసియేషన్ తరపున కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఒరిస్సా రాష్ట్ర టైక్వాండో సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. అచ్చంనాయుడు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పట్నాయక్, న్యాయవాది సుధాకర్, టైక్వాండో కోచ్ నాగిరెడ్డి సత్య నారాయణ, వైస్ ప్రెసిడెంట్ రిక్కి రీడ్, జీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాపోట్ షోరూం ప్రారంభం

## హోం మంత్రి చినరాజప్ప




కాకినాడ : రాష్ట్రంలోనే అతి పెద్ద రాపోట్ పాదరక్షల షోరూంను తూర్పుగోదావరి జిల్లా కాకినాడ మెయిన్ రోడ్డులో రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పురుషుల విభాగం ప్రాంరభించారు. మహిళలు, పిల్లకు చెందిన షూలు, చెప్పుల విభాగాన్ని గ్రామీణ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ మొదటి కొనుగోలు చేసారు.

అనంతరం రాపోట్ మేనేజింగ్ డైరెక్టర్ బోడేపూడి శివ కోటేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తేజ్,శివకుమార్ రెడ్డి, పేరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బిహెచ్ ఎమ్ పిఏ గ్రామీణ వైద్యుల సర్వసభ్య సమావేశం




అన్నవరం/తొండంగి: తూ.గో.జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడిలో సోమవారం బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం అసోసియేషన్ తొండంగి మండల అధ్యక్షుడు యాసరపు.వెంకట్రావు అధ్యక్షతన జయంతి ఐ కేరి హాస్పిటల్ వారి ఆద్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సంఘ రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మెన్ మల్లాడి. ఈశ్వరరావు, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం.బెన్నబాబు విచ్చేసారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతీ గ్రామీణ వైద్యుడు తమ పరిమితిని మించి వైద్యము చేయరాదని, ప్రతీ సభ్యుడు ఫస్ట్ ఎయిడ్ మరియు హోమ్ నర్సింగ్ ట్రైనింగ్ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జయంతి ఐ కేర్ పిఆర్వో పియల్ఎన్.రాజు మరియు బిహెచ్ ఎమ్ పిఏ సంఘ సభ్యులు దాసు,జయరాజ్, సత్యనారాయణ, మొండి.శ్రీనివాస్, షేక్ ఆషిక్, సంగాడి.శ్రీనివాస్, ఎలుగుబంటి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నవరం గ్రామంలో ప్రతీ ఇంటికి స్వీట్ బాక్స్ క్యాలండర్ పంపిణీ



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామంలో డిసిసిబి చైర్మన్ టిడిపి రాష్ట్ర కార్యదర్శి వరుపుల రాజా ఆదేశాల మేరకు క్రిస్మస్ నూతన సంవత్సర మరియు సంక్రాంతిని పురస్కరించుకొని గ్రామంలోని ప్రతీ ఇంటికి స్వీట్ బాక్స్ మరియు క్యాలెండర్‌ను అన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు వీర్ల సూరిబాబు, రాజాల.చిట్టి బాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి స్వీట్ బాక్స్ క్యాలెండర్లను పంపిణీ చేశారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం స్వీట్ బాక్స్‌లు క్యాలెండర్‌ల పంపిణీపై గ్రామ ప్రజలు సంతోషం చేశారు. ఈ కార్యక్రమంలో మడ్డు.వీరబాబు, బలువు.రాంబాబు, బండారు. రాంబాబు, బండారు. సురేష్, మత్తల.బాబురావు, గేదెల.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపురంలో కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



మల్కాపురం: జి.వి.ఎం.సి.48వ వార్డు మల్కాపురంలోని రామకృష్ణ పురంలో వేగి గంగాధర్ అనే వ్యక్తి ఇంట్లోని ఫేనుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్దానికంగా జరిగిన ఈ ఘటన మల్కాపురంలో కలకలం రేపింది. వివరాలోనికి వేళ్లితే వేగి గంగాధర్ కూలీ పనులు చేసుకుంటూ భార్య, ఇద్దరు పిల్లలతో జీవనం సాగించేవాడు. ఈ నేసధ్యంలో మద్యానికి బానిసై రోజు పుటుగా మద్యం తాగి వచ్చి ఇంట్లో బార్య, పిల్లలను కొట్టేవాడు. ఈ క్రమంలోనే ఆదివారం మద్యం సేవించి ఇంటికి వచ్చి బార్య, పిల్లలను కొట్టి ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు. బార్య, పిల్లలు బందువుల ఇంటికి వెళ్లి రాత్రంతా అక్కడే ఉండి పోయారు. ఉదయం వచ్చి చూసేసరికి గంగాధర్ చీరతో ఫేనుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనాస్దలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ముస్తాబైన ప్రార్ధనా మందిరాలు



రావులపాలెం : క్రిస్మస్ దినోత్సవాన్ని పురస్క రించుకొని మండలంలో గల అన్ని చర్చిలను అందంగా ముస్తాబు చేసారు. ఆలయాలకు మిరిమిట్లు గొలిపే విద్యుద్దీపకాంతులతో ప్రత్యేకంగా ప్రకాశింపజేసారు. ఈ సందర్భముగా సిఆర్ కప్పల వర ప్రసాద్ మాట్లాడుతూ క్రీస్తు మనలోని పాపాలను తొలగించడానికి జన్మించాడని, క్రీస్తు పుట్టుకను వివరిస్తూ నేడు ప్రతి ఒక్కరు క్రీస్తును ఆరాదించాలని, శాంతిని నెలకొల్పడానికి ఈలోకానికి క్రీస్తు మానవరూపంలో వచ్చాడని తెలిపారు. ఈ సందర్భముగా చర్చివద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ స్టార్‌లు, పశువుల పాకలు చూపరులను ఆకట్టు కుంటున్నాయి.

# గ్రామాల్లో మౌలిక వసతుల పూర్తి కార్యాచరణకై 5వ విడత జన్మభూమి


- ఇంటింటికీ త్రాగునీటి కొళాయిలకై సుమారు రూ.100 కోట్లు విడుదల
- అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశమైన స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు



చోడవరం : చోడవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతులు పూర్తి చేయడానికి, ఇంటింటికి త్రాగునీటి కొళాయిలు ఏర్పాటుకు 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో పక్కా ప్రణాళికలు సిద్దం చేయాలని స్దానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. చోడవరం ఎం.పి.డి.ఒ. సమావేశ మందిరంలో సోమవారం ఎమ్మెల్యే నాలుగు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులతో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "5వ విడత జన్మభూమి-మా ఊరు" కార్యక్రమం వచ్చే నెల 2 నుండి 12 వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. రాజకీయాలకతీతంగా ఇంటింటికి త్రాగునీటి కొళాయిలు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.100 కోట్లు నిధులు విడుదల చేసిందని, కాంట్రాక్టు పనులు గుత్తేదారుకు అప్పగించినట్లు తెలిపారు. అలాగే రేషన్ కార్డులు, ఫించన్లు లేని వార్ని గుర్తించాలన్నారు. సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలన్నారు. అధికార టిడిపి ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ క్షేత్రస్దాయిలో ప్రజలందరకు అందినట్లు చూడవలసిన బాధ్యత అధికారులతోబాటు ప్రజా ప్రతినిధులకు కూడా ఉందని తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో చోడవరం తహశీల్దారు కె.రవికుమార్, ఎం.పి.పి. గూనూరు కొండతల్లి సత్యనారాయణ, ఎం.పి.డి.ఒ జి.వి. చిట్టిరాజు, నాలుగు మండలాల తహశీల్దార్లు, ఎం.పి.డి.ఒ.లు అన్ని శాఖల మండల స్దాయి అధికారులు, ఎం.పి.టి.సి.లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి అండర్ -17 బాలికల క్రికెట్ పోటీల్లో రన్నర్స్‌గా విశాఖ జట్టు ....



కంచరపాలెం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులపాటు అనపర్తి వద్ద జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ -17 బాలికల క్రికెట్ పోటీల్లో విశాఖ బాలికల జట్టు 2వ స్థానంలో రన్నర్స్‌గా నిలిచింది. ఈమేరకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లో బాలికల జట్టు విభాగంలో చిత్తూరు జట్టు విశాఖ జట్టుపై విజయం సాధించింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన చిత్తూరు జట్టు 5 వికెట్ల నష్టానికి 67 పరుగులు చేసింది. అనంతరం బ్యాంటింగ్ చేసిన విశాఖ జట్టు క్రీడాకారులు 10 వికెట్లు కోల్పోయి 49 పరుగులు చేసి ద్వితీయ స్థానంలో నిలిచారు . విశాఖ జట్టులో షబ్నమ్ 2 వికెట్లు తీయగా సహితన్మయ్ 3 వికెట్లు తీశారు.

# విద్యార్థులకు ఆహార వినిమయం పట్ల అవగాహన



మల్కాపురం: జి.వి.ఎం.సి 47వ వార్డు ములగాడ హౌసింగ్‌కాలనీలో గల శ్రీ ప్రతిభ హైస్కూల్‌లో మ్యాజిక్‌బస్ స్వచ్ఛంధ సంస్ద ఆద్వర్యంలో ఆహర వినియమం పట్ల అవగాహన సధస్సును ఎర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి స్దానిక ఎమ్మార్వో రాజారావు, డాక్టర్ రమేష్‌లు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంతర్బంగా రాజారావు మాట్లాడుతూ మనం తినే ఆహరంలో ఎటువంటి పోషక విలువలు ఉన్నామనేదాని గురించి అనగాహన చేసుకుని తినాలని అన్నారు. అలాగే డాక్టర్ రమేష్ మాట్టాడుతూ ఎప్పుడూ ఒకే విధంగా ఉన్న ఆహారం తీసుకోకుండా వివిధ రకాల పోషకాలుండే అన్ని రకాల ఆకు కూరలు, పాలు, పండ్లు, చిరు దాన్యాలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్బంగా విద్యార్ధులకు చెందిన తల్లులు వివిద రకాల పోషకాలున్న ఆహర పదార్దాలను వండి తీసుకుకాగ, వాటిలో ఉండే పోషకాలు గురించి స్వయంగా వివరించారు. మంచి పోషకాలున్న పదార్దం చేసిన వారికి బహుమతులు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో రమణి, విద్యార్ధులు, టీచర్లు తదితరులు పాల్గోన్నారు.

# విద్యాలయాల్లో అలరించిన క్రిస్మస్ వేడుకలు





రావులపాలెం : స్థానిక సిద్దార్ధ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు డైరెక్టర్ ముల్లారావు అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఏసుక్రీస్తు పుట్టుక, మహిమలు, క్రిస్మస్ విశిష్టతలు గూర్చి ఉపాధ్యాయులు పిల్లలకు వివరించారు. పిల్లలకు అర్ధమయ్యే రీతిలో విద్యార్ధులు ప్రదర్శించిన క్రీస్తు పుట్టుక నాటిక పలువురిని ఆకట్టుకుంది. చిన్నారులు దేవదూత, శాంతాక్లాజ్ వేషధారణలు అలరించాయి. అనంతరం శాంతాక్లాజ్ పిల్లలకు బహుమతులు అందజేస్తూ సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ఏఓ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్స్ ఆశీర్వాదం, వర్ష, అద్యాపక అద్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక నక్షత్ర స్కూల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్కూలు యాజమాన్యం అధ్వర్యంలో ప్రత్యేకంగా పశువుల పాక, క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేసి విద్యార్ధుల నడుమ క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో క్రిస్మస్ తాత, మేరీమాత, జ్ఞానులు దేవ దూతలు వేషధారణలతో విద్యార్ధులు ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భముగా పాస్టర్ సురేష్ విద్యార్ధులకు క్రిస్మస్ ప్రాధాన్యతను వివరించారు. శాంతాక్లాజ్ విద్యార్ధులకు వివిధ రకాల బహుమతులు అందజేస్తూ సందడి చేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలపతిరావు, ప్రైమరీ ప్రిన్సిపాల్ శ్రీలత, ఏవో విశ్వేశ్వరరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్లుగా గీతం విద్యార్థులు



సాగర్‌నగర్: సుప్రసిద్ధ ఐటి సంస్థ కాగ్నిజెంట్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 29 మంది విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్లుగా ఉద్యోగాలు లభించాయని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. లక్ష్మీప్రసాద్ సోమవారం తెలిపారు. ఐటి సెక్యూరిటీ, నెట్‌వర్క్ ప్రోటోకాల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై గీతం ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ఈ ఇంటర్వ్యూలను నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ఎంపికయిన వారికి ఒక్కొకరికీ రూ.5 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని సంస్థ ప్రకటించిందన్నారు.

**హెచ్‌సిఎల్ సంస్థకు 26 మంది ఎంపిక:**

హిందుస్థాన్ కంప్యూటర్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో ఎంబెడెట్ డవలపర్స్‌గా 26 మంది ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపికయిన గీతం విద్యార్థులకు హెచ్‌సిఎల్ విజయవాడలో ఇటీవల నెలకొల్పిన పరిశోధ అభివృద్ధి కేంద్రం (ఆర్ అండ్ డి) సెంటర్‌లో పనిచేసే అవకాశం లభిస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి రూ. 4.75 లక్షల రూపాయల వార్షిక వేతనాన్ని సంస్థ ప్రకటించిందన్నారు.

**డెలాయిట్ యు ఎస్ అడ్వయిజర్లుగా 24 మంది ఎంపిక:**

మరో ప్రముఖ ఐటి సంస్థ డెల్లాయిట్ నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 24 మంది విద్యార్థులు డెల్లాయిట్ యు. ఎస్. అడ్వయిజర్లుగా, ముగ్గురు విద్యార్థులు డిజైన్ అప్లికేషన్ స్టూడియో నిపుణులుగా ఉద్యోగాలా సాధించారని ప్రిన్సిపాల్ తెలిపారు. కాగా ఉద్యోగాలకు ఎంపికయిన విద్యార్థులకు ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ విభాగం డైరక్టర్ గురుమూర్తి గంగాధరన్ అభినందించారు.

# క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నం



వైఎస్సార్‌జిల్లా : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పించారు. వైఎస్ భారతి, షర్మిల, ఇతర కుటుంబ సభ్యులు ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వైఎస్ విజయమ్మ మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు, వైఎస్ జగన్‌ను ప్రేమించే అభిమానులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ అంటే శాంతికి చిహ్నం అని, అన్ని వర్గాల ప్రజలు శాంతి యుతంగా కలిసిమెలసి ఉండాలని కోరారు. పాదయాత్రలో ఉండటం వల్ల వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇడుపులపాయకు హాజరుకాలేకపోయారు.

# సీతారామరాజు ఎన్నిక పట్ల హర్షం

రోలుగుంట : రోలుగుంట మండలం పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న డి.సీతారామరాజు జిల్లా పంచాయతీరాజ్ మినిస్ట్రీరియల్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు విశాఖలో పిఆర్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా ఎన్.సత్తిబాబు, ప్రధాన కార్యదర్శిగా డి.సీతారామరాజు, 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. సీతారామరాజు ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## గ్రంథాలయాలు సామాజిక చైతన్య దీపాలు - శివరామకృష్ణ

విజయనగరం: గ్రంథాలయాలు సామాజిక చైతన్య దీపాలు అని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం రాష్ట్ర శాఖ మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. విజయనగరంలో పర్యటించిన నేపథ్యంలో సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ డాక్టర్ డొల్లు పారినాయుడు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం నుండి నేటి వరకు ప్రయోజనాత్మకమైన ప్రతీ ఉద్యమా నికి ఊపిరి పోసినది గ్రంథాలయ ఉద్యమమేననిఅన్నారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పల్లెల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ప్రతీ ఒక్కరూ గ్రంథాలయానికి వెళ్లి మంచి పుస్తకాలను చదివేలా ప్రోత్సహిస్తే రేపటి సమాజానికి చక్కటి దిశా నిర్దేశం చేసేందుకు పుస్తకాలు దోహదపడతాయని అభిప్రాయ పడ్డారు. అందరినీ ప్రోత్సహిస్తూ 54 గ్రంథాలయాలు ప్రారంభించిన పారినాయుడును స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

# జీఎస్‌టీ మరింత సరళీకృతం

దిల్లీ: భవిష్యత్‌లో దేశంలో మూడే జీఎస్‌టీ రేట్లు ఉంటాయని కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ అన్నారు. 99శాతం వస్తువులను 18శాతం అంతకన్నా తక్కువ శ్లాబుల్లోకి మార్చే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు ఇటీవల ప్రధాని మోదీ వెల్ల డించిన విషయం తెలిసిందే. తాజాగా జైట్లీ దీనిపై మరిన్ని సంకేతాలిచ్చారు. 28 శాతాన్ని క్రమంగా తొలగిస్తామని అన్నారు.

## మీ కోసంలో 106 వినతలు

విజయనగరం: జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల ఆశలను నీరుకార్చకుండా వెంటనే వాటిపై పరిష్కారం అందించే విధంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ అన్నారు. సోమవారం మీ కోసం కార్యక్రమంలో 106 వినతులను ఆయన స్వీకరించారు. అనంతరం వాటిని సంబంధిత అధికారులకు ఇచ్చి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తదుపరి విభిన్న ప్రతిభావంతుకు మూడు చక్రాల సైకిళ్లు, చేతి కర్రలు పంపిణీ చేశారు.

# కోహ్లి పరిణతి చెందిన క్రికెటర్

- వివాదాల నుంచి ఎలా బయటపడాలో తెలుసు!
- టీమిండియా మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే



ముంబయి: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి పరిణతి చెందిన క్రికెటరని మాజీ కెప్టెన్ అనిల్ కుంబ్లే అన్నారు. పెర్త్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆసీస్ సారథి టిమ్ పైన్, కోహ్లికి మధ్య జరిగిన మాటల యుద్ధం తర్వాత కోహ్లిని వివాదాలు చుట్టుముట్టాయి. ఆసీస్ మాజీలు కోహ్లిపై విమర్శల దాడి చేస్తున్నారు. దీనిపై అనిల్ కుంబ్లే మాట్లాడారు.

కోహ్లి ఆధునిక యుగంలో ఉన్న క్రికెటర్. ప్రస్తుతం ప్రజల మైండ్‌సెట్ ఎలా ఉంటుందో అతడు అంచనా వేయగలడు. వివాదాల నుంచి ఎలా బయట పడాలో అతడికి బాగా తెలుసు. ఇక ఆట విషయానికొస్తే మ్యాచ్‌ల్లో అతడి ప్రతిభ అత్యున్నత స్థానంలో ఉంటుంది. మ్యాచ్ పరిస్థితులను తన అధీనంలోకి తెచ్చుకుంటాడు. మూడు ఫార్మేట్లలోనూ కోహ్లి అదరగొడతాడు. ఇక సచిన్‌తో కోహ్లి పోలికను నేనెప్పుడూ సమర్థించను. ఇద్దరి గురించి పోల్చుతున్నప్పుడు వారి గురించి పూర్తి స్థాయిలో తెలిసి ఉండాలి. కోహ్లికి ఇంకా భవిష్యత్తు ఉంది. ఇంకా తానెన్నో రికార్డులను సృష్టించగలడు. ఒకటి రెండు ఘటనల, లక్షణాల ఆధారంగా పోల్చలేం. సచిన్ ఉన్న పరిస్థితులు వేరు. అప్పటి సమయం వేరు. ఇప్పుడు కాలం, పరిస్థితులు వేరు. క్రికెట్ అభిమానుల అభిరుచులు మారుతున్నాయి. అసలు వారిద్దరి పోల్చాల్సిన అవసరం కూడా లేదు అని చెప్పుకొచ్చారు.

# మానవీయ, నైతిక విలువల కోసం భారత్ సైకిల్ యాత్ర

## ఓవైపు దేశభక్తి మరోవైపు దైవభక్తి , ఆంధ్రప్రదేశ్ అభ్యుదయం కోసం సైకిల్ యాత్ర



పిఠాపురం : సమాజంలో మానవీయ, నైతిక విలువల పునరుద్ధరించడానికి తనవంతు ఉడతా భక్తితో ప్రజా సేవకు పూనుకున్ని భారతదేశం వ్యాప్తంగా భారత్ తెలుగువెలుగుల సైకిల్ యాత్రను నిర్వహిస్తున్నామని ఇల్లు వాకిలి లేని, సీనియర్ జర్నలిస్ట్, భిక్షగాడు సైకిల్ స్వామీ పొన్నాల గౌరీశంకర్ అన్నారు. పిఠాపురం జర్నలిస్ట్ హితం కోసం ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సైకిల్ స్వామీ పొన్నాల గౌరీశంకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ విజయవాడ, హైదరాబాద్, నగ్‌పూర్, భుపాల్, శివానీ, ఆగ్రా, మధురా, బృందావనం, గోవర్ధనగిరి, డీల్లీ, హరిద్వార్, ఋషీకేశ్ వరకు విభజన హామీల కోసం సైకిల్ యాత్రను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వివరించారు. హరిద్వార్ ఋషీకేశ్ గంగానది అమృత జలంను విజయవాడలో జర్నలిస్ట్‌లకు, జర్నలిస్ట్ నేతలకు, అధికారులకుతో పాటు 2,150 మందికి జలం అందించడం జరిగిందన్ని తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు గంగాజలం అందించి గోధావరి, కృష్ణా నదులను కాలుష్యాల కోరాల నుండి రక్షించాలని, తెలుగు భాషను పరిపాలన భాషగా అమలు చేయాడం కోసం ప్రత్యేక ఉత్తర్వులు తీసుకు వచ్చి అర్థవంతమైన పాలనకు 2019 ఎన్నికలలోపు శ్రీకారం చూట్టాలని, జర్నలిస్ట్‌ల హితం కోసం ప్రత్యేక చట్టం తీసుకురావలని కోరాడం జరిగిందని తెలియజేశారు. గోదావరి, నర్మదానది పరిక్రమ సైకిల్ యాత్ర నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిపూటీ స్వీకార్ బుద్ధప్రసాద్ పిలుపుమేరకు నూతన రాజధాని అమరావతి నిర్మణం కోసం "మన మట్టి - మన నీరు"తో పాటు ఈ "ఇటుక"లను అందించడం జరిగిందని వివరించారు. జర్నలిస్ట్‌లకు ఇంటిస్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, జర్నలిస్ట్‌ల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావలని కోరారు. ఓ వైపు ధేశభక్తి - మరోవైపు దైవభక్తి, మనవీయ, నైతిక విలువల కోసం తనవంతు కృషిగా సైకిల్ యాత్ర ద్వారా సాగుతుందన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా కోసం హైదరాబాద్ నుండి ఢిల్లీ వరకు తెలుగు వెలుగుల సైకిల్ యాత్ర నిర్వహించి యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధిని, ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌ను కలిసి తెలుగుభాషకు ప్రాచీనహోదా సాధించి తెలుగు ప్రజల ఆశీస్సులను పొందమని పొన్నాల గౌరీశంకర్ తెలిపారు. ఆంధ్రప్రధేశ్ ప్రత్యేక హోదా కోసం సైకిల్ యాత్ర సాగుతుందని, ఏపికి ప్రత్యేక హోదా కోసం సిపిఐ కార్యదర్శి రామకృష్ణా, సిపియం కార్యదర్శి మధు, ప్రజలు, జర్నలిస్ట్‌ల ప్రొత్సహంతో ముందుకు సాగుతుందని వివరించారు. 12 నదుల పరిక్రమ సైకిల్ యాత్రలో భాగంగా నేటి వరకు గోదావరి, కృష్ణా, సావిత్రి, నర్మదా నదుల పరిక్రమ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నదుల పరిక్రమ కోసం దాతలు, ప్రజలు, అధికారులు, ప్రభుత్వం, జర్నలిస్ట్ మిత్రులు చేయూతను అందించి తమవంతు అర్థిక సహకరం అందించాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మ పిఠాపురం అభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నారని, 2019లో వచ్చే ఎన్నికల్లో కూడా అఖండ విజయం సాధించి మంత్రి పదవిని పొందాలని శ్రీపాదవల్లభునికి గంగా జలంతో అభిషేకం చేయడం జరిగిందన్నారు. అలాగే పాత్రికేయులకు కూడా గంగాజలాన్ని అందించారు.

# ఉపాధి హామీలో సుమారు రూ.2 కోట్లు అవినీతి ఆరోపణ

**- మరుగుదొడ్లు నిర్మించకుండానే సొమ్ములు స్వాహా...? - బి.కొత్తూరులో వెలుగుచూసిన వైనం**

**పనులకు రాకుండానే మస్తర్లు వేసిన ఫీల్డ్ అసిస్టెంట్ - గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు, డ్వామా పిడి, ఎపిడిఓకి పిర్యాధు**



పిఠాపురం : మండలంలోని బి.కొత్తూరు గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో సుమారు రూ.2కోట్లు అవినీతి జరిగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఈ మేరకు గ్రామస్తులంతా జిల్లా కలెక్టర్‌కు, డ్వామా పిడి, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ (ఎపిడిఓ)కి పిర్యాధు చేయగా శనివారం గ్రామస్తులతో సమావేశమై ఎపిడిఓ విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే మండలంలోని బి.కొత్తూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ తాతపూడి వీరభద్రరావు అలియాస్ (వీరబాబు) అనే వ్యక్తి ఉపాధి కూలీలు పనులకు రాకుండానే వచ్చినట్లు మస్తర్లు వేసి వారికి రావాల్సిన సొమ్ములను స్వాహా చేశారని గ్రామస్తులు తెలిపారు. పనిలోకి వచ్చిన వారికి రూ.150 నుంచి రూ.205లు ఇవ్వాల్సి వుండగా రూ.70 నుంచి రూ.80లు కూలీలకు ఇచ్చి మిగిలిన సొమ్ములు స్వాహాచేశాడని ఉపాధి కూలీలు ఆరోపించారు. కూలీలందరూ నిరక్షరాసులు కావడంతో వారికి పేస్లిప్ అంటే కూడా తెలియని పరిస్థితి ఇక్కడ ప్రజలది. ఇదే అదునుగా చేసుకున్న ఫీల్డ్ అసిస్టెంట్ వీరబాబు జాబ్‌కార్డు కావాలంటే బ్యాంకు ఖాతా తప్పనిసరిగా వుండాలని, మీరు వేలిముద్ర వెయ్యాలని ప్రతిసారి వేలిముద్రలు వేయించేవాడని తెలిపారు. తమ బ్యాంకు ఖాతాలో సొమ్ములు పడ్డాయో లేదో తెలియదని ఉపాధి కూలీలు ఆవేదన చెందారు. బిల్లులు రావాలంటే తనకు రూ.3వేలు ఇస్తేనే బిల్లులు సెంక్షన్ చేయడం జరుగుతుందని, లేనిపక్షంలో బిల్లులు నిలుపుదల చేస్తానని బెదిరించేవాడని గ్రామస్తులు తెలిపారు. అదే విధంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు వుండాలని, ఆ మరుగుదొడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి రూ.15వేలు నిధులు మంజూరయ్యి, ఆ నిధులతో మరుగుదొడ్లు నిర్మించాల్సి వుండగా, మరుగుదొడ్డి నిర్మించాలంటే రూ.3వేలు ఇవ్వాలని గ్రామస్తుల దగ్గర నుంచి వసూలు చేసేవాడని తప్పని పరిస్థితుల్లో ఇవ్వాల్సి వచ్చిందన్నారు. సుమారు 36 మరుగుదొడ్లు గ్రామంలో నిర్మించకుండా నిర్మించినట్లు అధికారులకు లెక్కలు చూపించి ఆ సొమ్ములు కూడా స్వాహా చేసినట్లు గ్రామస్తులు ఎపిడిఓకి విన్నవించుకున్నారు. ఉపాధి హామీ పనుల్లో పనిదినాలు కొన్ని రోజులు చేయించాల్సి వుండగా రెండు, మూడు రోజులు పనులు చేయించి మిగిలిన రోజులు ఉపాధి కూలీలు రాకుండానే మస్తర్లు వేసేవాడని గ్రామస్తులు వాపోయారు.

ఈ విషయంపై విచ్చేసిన ఎపిడిఓకి అక్కడ వున్న ఉపాధి కూలీలను, గ్రామస్తులను పేరు పేరునా పిలిపించి వారికి మీ అభియోగాలను పేపరుపై రాసి ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు. దీంతో నిరాక్షరాసులైన తాము మేమేలా రాయగలమని తలలు పట్టుకున్నారు. సేకరించిన వివరాలను వున్నతాధికారులకు నివేధిక అందించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. బాధితులు, లబ్ధిదారులు తమకు న్యాయం చేయాలని కోరారు.

# వ్యాన్ బోల్తా..డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

రావికమతం : పాల వ్యాన్ బోల్తాపడటంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే సోమవారం చోడవరం నుండి కొత్తకోట అంగన్వాడీ కేంద్రానికి పాల సరఫరా చేసేందుకు బయలుదేరిన పాల వ్యాన్ గర్నికం గ్రామం వద్దకు వచ్చేసరికి ప్రమాదవశాత్తు వ్యాన్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ఉన్న డ్రైవర్ చంటి తీవ్ర గాయాలై కుడి చేయి పూర్తిగా పోయింది. వెంటనే గ్రామస్థులు వ్యాన్‌ను పైకి లేపి డ్రైవర్‌ను కాపాడారు.

మేడివాడ మాజీ సర్పంచ్ హరిశంకర రామారావు డ్రైవర్ చంటిని అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. రావికమతం పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# ఇంటి పన్ను వసూళ్లపై దృష్టిసారించాలి

నాతవరం : ఇంటి పన్నుల వసూళ్లపై కార్యదర్శులు దృష్టిసారించాలని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు సూచించారు.

సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ పంచాయతీల్లో పేరుకుపోయిన ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా సంపద కేంద్రాల ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రూ.14.80 కోట్లతో 7.12 వేల మందికి చంద్రన్న కానుక

విజయనగరం: జిల్లాలో 7లక్షల11వేల 734 మంది దారిద్ర్యరేఖ దిగువనున్న కార్డుదారులకు 14.80 కోట్లతో క్రిస్మస్, సంక్రాంతి కానుకగా రేషన్ అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం.జవహర్‌లాల్ తెలిపారు. సోమవారం పౌరసరఫరాల సంస్థ ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద తెల్లరేషన్‌కార్డుదారులకు ఉచిత చంద్రన్న కానుకగా ఈ సరుకులు పంపిణీ చేశారు. 207.94 రూపాయల విలువగల ఆరురకాల వస్తువులు ఉచితంగా ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి.షర్మిల, జిల్లా పౌరసరఫరాల అధికారి సుబ్బరాజు, తహసిల్ధార్ టి.గోవింద తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ విజయానికి బూత్ కమిటీలదే ముఖ్య పాత్ర

**- కె. కె. రాజు**



విశాఖపట్నం : సోమవారం వైస్సార్ కాంగ్రెస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం బూత్ కన్వీనర్స్ మరియు బూత్ మేనేజర్లు మీటింగ్ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె.రాజు గారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ పార్టీ క్షేత్ర స్థాయిలో బలపడాలంటే చెట్టుకి వేర్లు ఎంత ముఖ్యమో పార్టీకి బూత్ కమిటీలు అంత ముఖ్యమని పార్టీ విజయంలో బూత్ కమిటీలది ముఖ్య పాత్ర వహిస్తుంది అని కావున బూత్ కమిటిల బలోపేతానికి అందరూ కృషి చేసి పార్టీ విజయంలో భాగస్వామ్యులు కావాలని,మన నాయుకులు శ్రీ వై.యస్.జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రిని చేసేంత వరకు ప్రతి ఒక్కరూ సైనికుల్లాగ పనిచేయాలని కోరారు.ఈ కార్యకరమానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర అధ్యక్షులు మళ్ళా.విజయప్రసాద్ గారు, విశాఖ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు తైనాల.విజయకుమార్ గారు,రాష్ట్ర కార్యదర్శి,సనపల.చంద్రమౌళి గారు,రాష్ట్ర బూత్ కమిటీ కోఆర్డినేటర్ ఆదిత్య గారు,విశాఖ,విజయనగరం జిల్లాలో బూత్ కమిటీ ఇన్ఛార్జ్ బాబీ రెడ్డి గారు,రాష్ట్ర కమిటీ,పార్లమెంట్ కమిటీ,నగర కమిటీ ముఖ్య నాయకులు మరియు సీనియర్ నాయకులు,వార్డు అధ్యక్షులు,బూత్ కమిటీ మేనేజర్లు,బూత్ కన్వీనర్లు,తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

# కరాటే విద్యతో ఆత్మరక్షణ, మనోధైర్యం

## సెంచూరియన్ వీసీ ప్రొ. రాజు

విశాఖపట్నం : నేటి ఆధునిక సమాజంలో యువత చెడుత్రోవను పట్టి మహిళలపై అఘాయిత్యా లకు పాల్పడుతుండడం దేశంలో ఎక్కడో అక్కడ మనం వింటూనే ఉన్నాం. అటువంటి సమయంలో మహిళలు ఆత్మరక్షణ చేసుకోవ డానికి, మహిళల సంరక్షణకు కరాటే విద్య ముఖ్యమైన అవస రమని సెంచూరియన్ యూని వర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. జిఎస్ఎన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం తోటగరువు రాధాకృష్ణ కల్యాణ మండపంలో ఏపీ బుడోకాన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె. చిన్నారావు ఆధ్వర్యంలో చిన్నారులకు కరాటే పోటీలు (బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్) నిర్వహించారు. విజేతలకు బెల్ట్‌లు, సర్టిఫికేట్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రొ. రాజు మాట్లాడుతూ చిన్నారులకు విద్యతో పాటు క్రీడారంగాలలో కూడా ప్రావిణ్యం సాధించేటట్టు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పేర్కొన్నారు. కరాటే విద్యతో పిల్లల్లో ఆత్మరక్షణ, మనోధైర్యం బాగా ఏర్పడతాయని ఆయన అన్నారు. పూర్వం కాలంలో కరాటే, కుంగుఫూ తిదితర క్రీడలు లేవని శారీరక దారుఢ్యానికి కబడ్డీ, కుస్తీ పోటీలు నిర్వహించేవారని, ఆనాడే ఇటువంటి క్రీడలు ఉంటే అవి నేర్చుకుని ప్రావీణ్యం సంపాదించి ఉండేవాడినని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

మూడవ పట్టణ సీఐ ఈశ్వరరావు మాట్లాడుతూ చిన్నారులు కరాటే క్రీడలో సాధించిన ప్రగతిని బహుదా ప్రశంసించారు. ఈ క్రీడ కేవలం చిన్నారులకే కాకుండా సమాజంలో ప్రతీ మహిళి నేర్చుకోవడం ఎంతైనా అవశ్యకమని అన్నారు. బ్రూస్లీ, జాకీచాన్ తదితర ప్రముఖులు ఈ విద్యలో ఎంతగొప్పగా రాణించారో నేటి చిన్నారులకు వేరే చెప్పనకరలేదు. తమ పిల్లలకు వయోభేదం పాటించుకుండా పై క్రీడలలో తర్ఫీదునిస్తే వారు బహుముఖ ప్రజ్ఞాశాలురు కాగలరనడంలో సందేహం లేదని అన్నారు. ఇప్పటికీ చైనా తదితర దేశాలలో వయస్సుతో నిమిత్తం లేకుండా కరాటే విద్యను అభ్యసిస్తున్నా రంటే ఇది ఎంత ప్రజ్ఞావంతమైనదో తెలుసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు నాగరాజు, సుమన్, తదితరులు పాల్గొన్నారు.



*కొటక్ స్కూల్‌లో 1వ తరగతి చదువుతున్న మనోజ్‌ను బెల్ట్, సర్టిఫికేట్‌తో ప్రదానం చేస్తున్న సెంచూరియన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. రాజు*

# జేపి నగర్‌లో క్రిస్మస్ వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 35వ వార్డు పరిధి జేపి నగర్ వద్ద ఆదివారం జేపి. నగర్ , తిక్కవానిపాలెం మధ్య అంగన్వాడీ కేంద్రంలో సోమవారం ఉదయం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ మేరకు చిన్నారులు శాంతక్లాజ్ , దేవ దూతల వేష ధారణలో కనువిందు చేశారు.

వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారులకు అందజేశారు. అనంతరం బహుమతులను ప్రదానం చేశారు . కార్యక్రమాన్ని స్కూల్ అంగన్వాడీ కార్యకర్తలు మౌలా బీబీ, మంగ పర్యవేక్షించారు . ఆయాలు పాపవేణి , నాగమణి , పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు .

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయండి

- రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషిచేయండి
- జయహో సదస్సును విజయవంతం చేయాలి .. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చినరాజప్ప



విశాఖ సిటీః సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, తద్వారా అధిక సంఖ్యలో సభ్యులను చేర్పించాలని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా సమన్వయ కమిటీ తీర్మానం చేయడం జరిగింది. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో అర్బన్ జిల్లా పార్టీ అధ్యక్షుడు వాసుపల్లి గణేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హెూంశాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ముఖ్య అతిధిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం జిల్లాలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసి విజయవంతంగా అధిక సంఖ్యలో సభ్యులను చేర్పించాలని తద్వారా ఈ సభ్యులందరూ రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకోవాలని, అలాగే రాజమహేంద్రవరంలో నిర్వహించే జయహెూ బీసీ సదస్సును విజియవంతం చేయడానికి జిల్లాలో నియోజకవర్గాల వారీగా వెనుకబడిన వర్గాల నాయకులను, ప్రతినిధులను సమన్వయ పరుచుకుని సమావేశాలు నిర్వహించి జయహెూ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సభాధ్యక్ష వహించిన వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన గడువు మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయడం జరుగుతుందని అలాగే జయహెూ బీసీ సదస్సుకు ఆహ్వానించి విజయవంతం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రూరల్ పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గాల వారీగా మండల, గ్రామ పరిధిలో గల ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ పట్ల ఆకర్షితులయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.


ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కిడారి శ్రవణ్ కుమార్, ప్రభుత్వ విప్ పిజివిఆర్ నాయుడు (గణబాబు), శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, కెఎస్ఎన్ఎస్ రాజు, గిడ్డి ఈశ్వరి, పల్లా శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యుడు ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజు, ఎస్ఎ రెహమాన్, గవిరెడ్డి రామునాయుడు, ఎస్ఎనెఎం రాజు, అర్బన్, రూరల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చోడే వెంకట పట్టాభిరామ్, బుద్ధా నాగజగదీశ్వరరావు, మత్సరాస మణికుమారి, రెడ్డి సత్యనారాయణ, గంటెల సుమన, గండి బాబ్జి, రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పీలా శ్రీనివాసరావు, కార్యదర్శి ఎం.డి. నజీర్, రాజమండ్రి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుగుబాటు నేతలపై చర్యలు తప్పవు

## కర్ణాటక కాంగ్రెస్ నేతలకు రాహుల్ హెచ్చరిక

బెంగళూరు: రెండు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పదవులు దక్కని కాంగ్రెస్ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తమ పార్టీ నేతలకు హెచ్చరిక జారీ చేశారు. పార్టీలోని తిరుగుబాటు నేతలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఓ జాతీయ మీడియా తెలిపిన వివరాల ప్రకారం... పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, తిరుగుబాటు ధోరణి కనబర్చినా కఠిన చర్యలు తప్పవని కర్ణాటక కాంగ్రెస్ నేతలకు చెప్పారు. ఇటువంటి చర్యలను సహించబోమని హెచ్చరించారు.

ఆ రాష్ట్ర కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు చెలరేగుతున్న నేపథ్యంలో.. తమ పార్టీలో వారిని చేర్చుకునేందుకు తలుపులు తెరిచే ఉంటాయని భారతీయ జనతా పార్టీ పేర్కొంది. దీంతో రాహుల్ తమ నేతలకు గట్టిగా హెచ్చరి కలు జారీ చేశారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com